విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

మంగళవారం 10 డిసెంబరు 2024 8 పేజీలు

రేపు డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యవర్గం

విశాలాంధ్ర-విజయవాడ: దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈ నెల 11వ తేదిన జరుగుతుందని,డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జేవీ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, కార్యనిర్వాహక కార్యదర్శి బుట్టి రాయప్ప సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలోని దాసరి భవన్‌లో బుధవారం ఉదయం 10 గంటలకు ఈ సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నేత, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. చాలా ప్రాధాన్యతా అంశాలపై జరుగుతున్న ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రతి జిల్లా నుండి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి రెడ్‌షర్ట్ వలంటీర్లు, జనసేవాదళ్ కార్యకర్తల శిక్షణ

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ)శత జయంతోత్సవాల సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో రెడ్ షర్ట్ వలంటీర్లు, జన సేవాదళ్ కార్యకర్తలకు రాష్ట్రస్థాయి శిక్షణ శిబిరం జరుగుతుందని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు సోమవారం తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటలకు నందిగామ మెయిన్ రోడ్డులోని అయ్యేదేవర కాళేశ్వరరావు స్థలం (కాంగ్రెస్ ఆఫీస్) వద్ద శిబిరం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వ రరావు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్‌లు ప్రారంభి స్తారన్నారు. ఈ శిబిరానికి హాజరైయ్యే రెడ్‌షర్ట్ వలంటీర్లు, జనసేవా దళ్ కార్యరక్తలు నందిగామ రైతు పేట పెట్రోల్ బంక్ ప్రక్కన ఉన్న సీపీఐ కార్యాలయం చంద్ర రాజేశ్వరరావు భవన వద్దకు ఉదయం 8 గంటలకల్లా చేరుకోవాలని కోరారు.

మున్సిపల్ కార్మికుల హామీలు అమలు చేయాలి

ఏఐటీయూసీ సీనియర్ నాయకులు సీహెచ్. కోటేశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ: మున్సిపల్ కార్మికులు 2024 జనవరి నెలలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సమ్మె సందర్భంగా ప్రభుత్వ మంత్రివర్గ ప్రతినిధులకు జేఏసీ నాయకులు మధ్య జరిగిన చర్చలో అంగీకరించిన హామీలు సంవత్సరం గడుస్తున్న అమలకు నోచుకోకపోవడం దారుణమని ఈ కూటమి ప్రభుత్వమైన ఆ హామీలతో పాటు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేకూర్చాలని ఏఐటీయూసీ సీనియర్ నాయకులు సీహెచ్ కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా సోమవారం జరుగుతున్న ఉద్యమాలలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి మున్సిపల్ కార్మికులు నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోటేశ్వరరావు మున్సిపల్ కార్మికుల సమస్యలపై ప్రసంగించారు. సమాన పనికి సమాన వేతనం కచ్చితంగా ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా అమలు చేయకపోవడం అత్యంత దారుణం -మిగతా 2లో ...

ఆంధ్ర రాష్ట్రాన్ని దోచుకోవడానికి

రెండు దయ్యాలు పడ్డాయి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ రూపంలో ఆంధ్ర రాష్ట్రాన్ని దోచుకోవడానికి రెండు దయ్యాలు తయారయ్యాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గుంటూరు తాలూకా కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ అమెరికా దేశంలో దొంగగా గుర్తించి కేసు నమోదు కాబడిన అదాని ఇక్కడ మాత్రం దొరబాబులా తిరుగుతున్నాడని అన్నారు. విద్యుత్ ఒప్పందాలకు సంబంధించి నాలుగు రాష్ట్రాల్లో లంచాలు ఇచ్చి తన ప్రాపకాన్ని గడుపుకునే ప్రయత్నంలో జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు వారికి రూ.17,500 కోట్లు లంచంగా ఇచ్చారని, దీనిఫలితంగా సుమారు 25 సంవత్సరాల పాటు లక్షల కోట్ల భారం రాష్ట్ర ప్రజలపైన పడి విద్యుత్ ఛార్జీలు -మిగతా 2 లో ...

ఉప్పరపాలెంకు తాగునీరు ఇవ్వాలి

విశాలాంధ్ర - వినుకొండరూరల్ : ఉప్పరపాలెం గ్రామ పేదలకు మంచినీటి కుళాయిలు పైపుల ద్వారా వెంటనే పరిశుభ్రమైన తాగునీరు అందించాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ కోరారు. సోమవారం మండలంలోని ఉప్పరపాలెం గ్రామానికి ఇంటి స్థలాల అర్జీలు పూర్తి చేయుటకు వెళ్లిన సీపీఐ నాయకులకు అక్కడి పేదలు మంచినీరు అందుటం లేదని, తాగునీరు లేక బోరు బావులు ఎండిపోతున్నాయని, తాగునీటి కోసం క్యానుల్లో రూ.15 పెట్టి కొనుక్కొని తాగుచున్నామని వాపోయారు. బోర్ వాటర్ వాడుకుంటున్నామని, వైసీపీ ప్రభుత్వం హాయంలో ఊరిలో మంచినీళ్ల పైపులు ఉన్నప్పటికీ -మిగతా 2 లో ...

మచిలీపట్నంలో మున్సిపల్ కార్మికుల భిక్షాటన

విశాలాంధ్ర -మచిలీపట్నం : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర పిలుపులో భాగంగా సోమవారం మచిలీపట్నం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు రెండు నెలలుగా జీతాలు లేవని వెంటనే బకాయి పడ్డ జీతాలను ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఆయన కోరారు. ఇంజనీరింగ్ విభాగ కార్మికుల ఆఫీస్ ఓపెన్ సిబ్బంది వేతనాల పెంపుకై గత ప్రభుత్వంలో అంగీకరించిన మినిట్స్‌ను అమలు చేయాలని సంక్షేమ పథకాలు వర్తింపజేసి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవుల ఎక్యుమెంట్స్ విడుదల చేసి ఆదివారం, పండుగ దినాల్లో సెలవులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కార్మికులందరూ భిక్షాటన చేసుకుంటూ మున్సిపల్ కార్యాలయం నుండి కోనేరు సెంటర్ వరకు వెళ్లి మరల మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ -మిగతా 2 లో ...

ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ: డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న రూ.3.480 కోట్లు ఫీజు రీయింబర్సిమెంట్ నిధులు విడుదల చేయాలని, జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేయాలి ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం సాయి కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి అనంతరం కలెక్టర్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న -మిగతా 2 లో ...

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.2100 కోట్లు, -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపల్ కార్మికుల హామీలు అమలు చేయాలి

అన్నారు. తక్షణమే ఆ తీర్పును అమలుపరిచి ఇంజనీరింగ్ కార్మికులతో సహ కార్మికుల అందరికీ న్యాయం చేయాలన్నారు. వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు భద్రతకు సంబంధించిన సామాగ్రి ఇవ్వాలని మున్సిపల్ కార్మికులకు యూనిఫారం, బూట్లు, గ్లౌజులు, మాస్కులు సబ్బులు, కొబ్బరి నూనె ఇవ్వాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తింప చేయాలన్నారు. మిగిలిపోయిన సెలవులను నగదుగా మార్చాలని, చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగ వసతి కల్పించాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి నరసింహారావు స్థానికంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడుతూ వాటి పరిష్కారానికి సమైక్యంగా ఉద్యమించాలన్నారు. యూనియన్ అధ్యక్షుడు టి.సుబ్బారావు ఉపాధ్యక్షుడు నిమ్మగడ్డ జోజి, నాయకులు మానుపాటి గోపి, జి. మధుసూదన్ రావు, తిరుపతిరావు దుర్గారావు, రమణ, లాలమ్మ, నాగమణి, విజయ్ కుమార్, రాంబాబు తదితరులు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

ఆంధ్ర రాష్ట్రాన్ని దోచుకోవడానికి రెండు దయ్యాలు పడ్డాయి

మోయలేని భారంగా పరిగణించే పరిస్థితి ఉందని అన్నారు. నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి దేశంలో ఉన్నటువంటి కార్మికవర్గాన్ని నిర్వీర్యం చేయడానికి చేస్తున్నారని, అంతేకాకుండా రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు.. అలాగే పెట్టుబడి సాయం లేదు.. కల్తీ పురుగుల మందు అరికట్టే పద్ధతి లేదని విమర్శించారు. అలాగే మూడు వ్యవసాయ వ్యతిరేక నల్లచట్టాలపై రైతు ఉద్యమం చేస్తే వాటిని తాత్కాలికంగా ఉపసంహరించి దొడ్డిదారిన అమలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రోజురోజుకీ నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా విద్యుత్ ఛార్జీల భారం విపరీతంగా పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ దొంగలకు వత్తాసు పలుకుతున్న నరేంద్ర మోదీ ప్రభుత్వం అదానీ, అంబానీలకు ప్రభుత్వ రంగ సంస్థలను దోచిపెడుతుందని అన్నారు. తాను ప్రజలకు కాపలాదారుడను అని నమ్మబలికిన నరేంద్ర మోదీ నేడు దొంగలకి కాపలాదారుడుగా మారాడని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్, రావుల అంజిబాబు, జి.సురేష్ బాబు, మంగా శ్రీనివాసరావు, సమితి సభ్యులు నూతలపాటి చిన్న, జంగాల చైతన్య, బీవీఆర్, కోట్ల మరియాదాసు, పి.జగన్నాథం, ఇరిగినేని వెంకటేశ్వరరావు, కూరాకుల రాంప్రసాద్, బాబర్, యోగయ్య, దుర్గారావు, ఆంజనేయులు, శీను, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో మున్సిపల్ కార్మికుల భిక్షాటన

కార్యక్రమంలో సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, అధ్యక్షులు టీ. రామకృష్ణ, సహాయ కార్యదర్శి కర్నాటి అర్జున్ రావు, గుర్రం దుర్గారావు ,ఎస్. లలిత, వై శ్రీమన్నారాయణ, భూపతి శివ, వరప్రసాద్, నాగబాబు, భవాని, నాగమణి ,సంధ్యారాణి ,ముకుందమ్మా తదితరులు పాల్గొన్నారు.

ఉప్పరపాలెంకు తాగునీరు ఇవ్వాలి

పక్కనే కావాల్సినంత మంచినీటి చెరువు ఉన్నప్పటికీని గ్రామంలోని ప్రజలకు మంచి నీరు అందించలేద ని ఇటీవల మంచినీరు వదిలే అసిస్టెంట్ గుమస్తా ను అడిగితే నాకు జీతం ఇవ్వట్లేదు కాబట్టి నేను నీరు వదలను అని బదులిచ్చాడని అచ్చటి పేద ప్రజలు సీపీఐ నాయకులకు చెప్పి వాపోయారు. సీపీఐ నాయకులు, మహిళలను సచివాలయం వద్దకు పిలిపించి మంచినీళ్ల కోసం అర్జీ రాయించి సచివాలయం వద్ద ధర్నా చేసి సచివాలయ అధికారికి ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నాగరికత చెందిన ప్రాంతాలలో గ్రామం పక్కనే చెరువు ఉండి నీరు అందించే అవకాశాలు ఉండి మంచినీరు కూడా అందించలేని గత వైసిపి ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. నేడు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం అధికారులు ఎమ్మెల్యే గారు దీనిపై స్పందించి వెంటనే ఆ గ్రామానికి మంచినీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాస రావు, సీపీఐ నాయకులు ఉలవలపూడి రాము, పిన్నిబోయిన , కే మల్లికార్జునరావు, దుర్గమ్మ అరుణ కాశమ్మ పద్మ సుజాత రమణమ్మ తదితరులు మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

విద్యార్థులకు ఫీజు రీయింబర్సిమెట్ రూ.2,100 కోట్లు, వసతి దీవెన రూ.1,400 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు సంబంధించి నాలుగు విడతలుగా డబ్బులు జమ అయ్యేవని, గత సంవత్సరం విద్యార్థులకు కేవలం ఒక విడత మాత్రమే విడుదల అయ్యి మిగతా మూడు విడతలు విడుదల కాలేదన్నారు. రాష్ట్రంలో దాదాపు 9.5 లక్షల మంది విద్యార్థులు డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యను అభ్యసిస్తున్నారు దానిలో ఒక మొదటి విడత ఫీజులు రూ.708 కోట్లు విడుదల చేశారని, మిగిలిన మూడు విడతలకు సంబంధించి దాదాపు రూ.2,100 కోట్లు విడుదల చేయలేదన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కార్తీక్ , విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు రంజిత్ , జగదీష్ నాయకులు సురేష్, ప్రమోద, అవినాష్, మధు తదితరులు పాల్గొన్నారు.

అదాని అక్రమాలపై జేపీసీతో దర్యాప్తు చేయాలి

విశాలాంధ్రబ్యూరో,మచిలీపట్నం : ఆదాని గ్రూపు అక్రమాలపై సంయుక్త పార్లమెంట్ కమిటీ తో దర్యాప్తు జరిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య డిమాండ్ చేశారు. సోమవారం మీకోసం కార్యక్రమంలో కృష్ణాజిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా మతపరమైన సంఘర్షణలు పెరుగుతున్నాయని, మణిపూర్ సంఘటన దానికి ఉదాహరణ అని ఈ ఘటనపై పార్లమెంటులో చర్చ జరగాలని, సాయుధ బలగాల ప్రత్యేక రక్షణ చట్టం (పి ఎఫ్ ఎస్ పి ఏ) ఉపసంహరించాలని, అధిక ధరలను అరికట్టి నిరుద్యోగ నిర్మూలన చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణి వల్ల దేశ జిడిపి పడిపోతుందని, మోడీ జేబులోని సంస్థ అయిన అదానీ గ్రూప్ పై అమెరికాలో కేసు నమోదవడం దీనికి పరాకాష్ట అన్నారు. గత ప్రభుత్వ సమయంలో రాష్ట్రంలో విద్యుత్ ఒప్పందాలపై 1750 కోట్ల రూపాయలు ముడుపులు అందినట్లు వార్తలు రావడం, ప్రస్తుత ప్రభుత్వం కూడా దానిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి ముఖ్య కారణంగా కనబడుతుందని, దీని ఫలితంగా రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి 25 సంవత్సరాలు వెనక్కి వెళుతుందని అన్నారు. అదాని కంపెనీ మరియు దానికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై సంయుక్త పార్లమెంట్ కమిటీ తో విచారణ జరిపించాలనే నినాదంతో అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంల వద్ద వినతి పత్రాలు సమర్పించాలని సిపిఐ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి వినతిపత్రం సమర్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, పట్టణ నాయకులు ఓఎల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

వసతి దీవెన రూ.1400 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణమే వాటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు సంబంధించి నాలుగు విడతలుగా డబ్బులు జమ అయ్యేవని, గత సంవత్సరం విద్యార్థులకు కేవలం ఒక విడత మాత్రమే విడుదలై మిగిలిన మూడు విడతలు విడుదల కాలేదన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు శివ, సహాయ కార్యదర్శి అమరనాథ్, నగర కార్యదర్శి సాయి, ప్రతిపాడు నియోజకవర్గ అధ్యక్షులు డేవిడ్, నగర ఉపాధ్యక్షులు సాగర్, సహాయ కార్యదర్శి వెంకట్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు గౌతమ్, నితిన్, ఆనంద్, అంకమరావు, శ్రీను, అజయ్, ప్రభాస్, చరణ్, నాని, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనకి నడుం బిగించాలి

విశాలాంధ్ర-విజయవాడ: ప్రతి విద్యార్థి ఉత్తమ పౌరుడుగా ఎదుగుతూ అవినీతి నిర్మూలన దిశగా నడుం బిగిం చాలని ప్రముఖ సామాజికవేత్త, న్యాయవాది వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని "అవినీతి అంతం - అదే మా పంతం" అనే కార్యక్రమం కళాశాల సెమినార్ హాల్లో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సమరం మాట్లాడుతూ అవినీతి ప్రజాస్వామ్య వ్యవస్థల్ని బలహీనపరిచి, ఆర్థికాభివృద్ధిని కుంటుపరిచి, ప్రభుత్వాల అనిశ్చిత స్థితికి దారి తీయిస్తుందని వివరించారు. అనంతరం విజయనగరం జిల్లా గుర్ల మండలానికి చెందిన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ బి.కామేశ్వరరావు చేస్తున్న సేవలకు, ఆయన నిజాయితీని అభినందిస్తూ ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీఏపీ. కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, గాంధీ దేశం వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాకులు ఆర్ఆర్‌గాంధీ నాగరాజన్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, డాక్టర్ కె.శేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ యుత గౌరవ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P. No. 120 / 2024
బిట్వీన్ :
జెట్టి జ్యోతిర్మయి ...పిటీషనర్
మరియు
జెట్టి మెహాన్ కుమార్ ...రెస్పాండెంట్స్
టు:
నగరాలు,2వ లైను టెలికం నగర్, శారదా స్కూల్ దగ్గర, కావేరీ హోటల్, ఆర్చిసెంటర్, శారదాకాలనీ.
పైనెంబరులో పిటీషనర్ రెస్పాండెంట్‌పై విడాకులు కోరుతూ దావా దాఖలు చేసియున్నారు. సమన్లు జారీ నిమిత్తం రెస్పాండెంట్‌కు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినసూ ముట్టనందున ఘనమైన మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి గారు పేపర్‌లో పబ్లికేషన్‌ను జారీచేసియున్నారు. కావున రెస్పాండెంట్ అయిన మీకు ది.27-12-2024న ఉ॥గం॥10-30ని॥లకు పై కోర్టులో ప్రత్యక్షముగా గాని లేక ప్లీడరుగారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల మీపై పరోక్షముగా ఎక్స్‌పార్టీ ఆర్డర్‌ను తీర్మానించబడును.
వాయిదా తేది: 27-12-2024
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
BATTULA VENU GOPAL,Advocate
Markapuram. Cell:7981529185.

దేశ సంపదను కార్పొరేట్‌లకు దోచిపెడుతున్న మోదీ



విశాలాంధ్ర-విజయవాడ: స్వాతంత్ర్య వచ్చిన తరువాత ప్రజలు కష్టపడి సంపాదించుకున్న ఆస్తులను మోదీ ప్రభుత్వం కార్పొరేట్‌లకు దోచిపెడుతుందని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. కేంద్రం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ, అదాని దుశ్చర్యలను ఖండిస్తూ, అతనిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు తెలపాలని సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమాలో ఆయన పాల్గొన్నారు. సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక లెనిన్ సెంటర్‌లో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలైన విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, నౌకాయానం, జీవిత బీమా, రైల్వే వంటి సంస్థల్ని మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, కేవీ భాస్కరరావు, అప్పురబోతు రాములు, కొట్టు రమణారావు, ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు కేఆర్ ఆంజనేయులు, మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు ఓర్సు భారతి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సాయికుమార్, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య, తూనం వీరయ్య, కొడాలి ఆనందరావు, దుర్గాసి రమణమ్మ, తమ్మిన దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ వర్కర్లకు పిఎఫ్ గ్రాట్యూటీ వెంటనే ఇప్పించాలి : ఓఎల్‌రావు



విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం టౌన్ : కృష్ణాజిల్లా మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిలో శానిటేషన్ ఔట్సోర్సింగ్ వర్కర్లుగా పని చేస్తున్న ఉద్యోగులకు పిఎఫ్ ఈఎస్ఐ డబ్బులు వెంటనే ఇప్పించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కృష్ణా జిల్లా అధ్యక్షుడు ఓ ఎల్ రావు డిమాండ్ చేశారు సోమవారం వర్కర్లతో కలిసి కృష్ణా జిల్లా కలెక్టరేట్లో మీకోసం కార్యక్రమంలో కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం సర్వ జన ఆసుపత్రిలో గత 15 సంవత్సరాలుగా సానిటేషన్ అవుట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న 106 మందికి కాంట్రాక్ట్ ఏజెన్సీ అయినా ఫస్ట్ ఆబ్జెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారు గత మూడు సంవత్సరములుగా వర్కర్లకు సంబంధించి పిఎఫ్ ఈఎస్ఐ డబ్బులు ఒక్కొక్క కార్మికునికి నెలకు 3400/-చెల్లించాల్సి ఉండగా కాంట్రాక్టు సంస్థ జాప్యం చేస్తున్నదని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర వివరించగా ఆయన ఈ సమస్యను జిల్లా కలెక్టర్కు బదిలీ చేశారని ఇప్పటివరకు కార్మికులకు న్యాయం జరగలేదని జిల్లా కలెక్టర్ స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని శానిటేషన్ వర్కర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం ఫణీంద్ర కోశాధికారి పి సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

బహిరంగ ప్రకటన
నాక్లయింటు అయిన కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, పెదపులిపాక, డోర్ నెం.3-197కాపురస్తులు పఠాన్ అల్లాభక్షు గారి కుమారుడు పఠాన్ ఖాజ గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునదేమనగా, దిగువ షెడ్యూలు ఆస్తిని నా క్లయింటు ది.21-12-2017న విక్రయ దస్తావేజు నెం.9668/2017 యస్.ఆర్.ఓ.పటమటగా 1వపార్టీ అయిన పఠాన్ అల్లాభక్షు గారి కుమారుడు పఠాన్ మస్తాన్ వలి గారి తరపున అస్వాధీనపు విక్రయ అగ్రిమెంటు కమ్ జి.పి.ఎ.ఏజంట్ గద్దె బాలకృష్ణ మరియు 2వపార్టీ గద్దె బాలకృష్ణ వారల వద్ద నుండి రిజిస్టర్ పొంది సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచూ ఆస్తి అని, సదరు ఆస్తికి చెందిన లింకు దస్తావేజులలో ఒక ఒరిజినల్ లింకు దస్తావేజు అయిన ది.19-05-2003న రిజిస్టర్ కాబడిన అస్వాధీనపు విక్రయ అగ్రిమెంటు కమ్ జి.పి.ఎ.తో కూడిన దస్తావేజు నెం.1756/2003రు గల దస్తావేజు పోయినదని, దొరకలేదని, దొరికిన వారు నా క్లయింటుకు తెచ్చి ఇవ్వగలరని తెలియజేయుచూ దిగువ షెడ్యూలు ఆస్తిని మెస్సర్స్ శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, విజయవాడ వారిని ఋణం కొరకు సంప్రదించి ఉన్నారు.కావున దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అక్షేపణలు, లావాదేవీలు, కోర్టు జప్తులు, తనఖాలు, ఇతర క్లయిములు వగైరాలు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 7రోజులలోగా నాకు గాని, నాక్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారములతో తెలియజేయగలరు. గడువులోగా ఎటువంటి క్లయిములు వగైరాలు రాని యెడల నిష్పేచి ఆస్తిగా భావించి నా క్లయింటు మెస్సర్ శ్రీ రామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి నుండి ఋణం పొందెదరని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తిని గాని, నా క్లయింటు హక్కులను గాని బైండ్ చేయజాలవు.
షెడ్యూలు:కృష్ణాజిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, పెనమలూరు మండలం, పెదపులిపాక గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన పెదపులిపాక గ్రామ డి.నెం.221/5రుకు సరియగు ఆర్.యస్. నెం.225/5బిరు దాఖలా చ.గ.105లు స్థిరాస్థి ఖాళీ నివేశనస్థలము యావత్‌యీజ్‌మెంట్ హక్కులతోసహా ఆస్తికి హద్దులు:తూర్పు:పోలవరపు సాంబశివ బసవేశ్వరరావు గారి తాలూకు స్థలం, 41లిం., దక్షిణం:సయ్యద్ షఫీ గారిఆస్తి,53లిం.,పడమర:పఠాన్ హిమామ్ ఖాన్ గారి తాలూకు ఆస్తి,41లిం., ఉత్తరం: లింకులు 13 వెడల్పు కలిగి మెట్టపల్లి వెంకటరత్తమ్మ గారిచే వదలబడి నాకు, నా సోదరులకు మాత్రమే హక్కులు కలిగిన దారి స్థలము, 53లిం.
సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం. FTH-3, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-8. సెల్: 9949533987
విజయవాడ, తేది: 09-12-2024

బెల్ట్ షాపుల నిర్వహిస్తే చర్యలు : తహశీల్దార్

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రామాలలో అనుమతులు లేని మద్యం విక్రయాలు చేస్తే చర్యలు ఉంటాయని తహసి ల్దార్ కే మస్తాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మొవ్వఎక్సైజ్ శాఖ సిబ్బంది బెల్టు షాపుల నిర్వాహకులను మండల మెజిస్ట్రేట్ సమక్షంలో హాజరుపరచగాఆయనవారినిమందలించి బెల్టు షాపులతో విక్రయాలు కొనసాగింతే రూ.లక్ష జరిమానా విధిస్తామని హెచ్చరించారు. డిప్యూటీ తహసిల్దార్ పి జగన్ మోహన్ రావు, జే.ఏ. డి. రాజేష్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉరేసుకొని ఆత్మహత్య

విశాలాంధ్ర-వీరులపాడు: అల్లూరు గ్రామంలో ఉరేసుకొని ఒకరు మృతిచెందిన ఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జుజ్జూరు గ్రామానికి చెందిన కోలా రాంబాబు (55) స్థానికంగా ఉంటూ రైస్ మిల్లులను లీజుకు తీసుకొని నడుపుకుంటూ ఉంటాడు. కొంతకా లంగా మద్యానికి బానిసైన రాంబాబు తాను చేస్తున్న వ్యాపారంలో నిలకడలేమితో పలు గ్రామాలలో రైస్ మిల్లులను లీజుకు తీసుకొని నష్టాల బారిన పడ్డాడు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు వచ్చి భార్య పిల్లలతో తన పుట్టింటి వద్ద ఉంటుంది. తీవ్ర మనస్తాపం చెందిన రాంబాబు సోమవారం మిల్లు తలుపులు తెరిచి తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన గ్రామ స్తులు పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వీరులపాడు ఎస్సై జి అనిల్ తెలిపారు.

ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా మౌలానా ముస్తాక్ అహ్మద్ బాధ్యతలు

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా మౌలానా ముస్తాక్ అహ్మద్ విజయవాడ తుమ్మల పల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అట్టహాసంగా ప్రమాణస్వీకారం మహోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అహ్మద్ షరీఫ్, ఎమ్మెల్యే గద్దె రామ్మో హన్‌రావు, నక్క ఆనంద్ బాబు ,తదితరులు తెలుగుదేశం పార్టీ అగ్ర నాయకులు, రాష్ట్ర వ్యాప్త మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, భారీ ఎత్తున పాల్గొని చైర్మన్ గా నియమితులైన మూలాన ముస్తాక్ అహ్మద్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికి టిడిపి అగ్రనాయకులకి మౌలానా ముస్తాక్ కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో ఖాళీలు భర్తీ : ఐసీడీఎస్ పీడీ జీ.ఉమాదేవి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో ఖాళీలు బర్తీ చేయనున్నట్లు ఐసీడీఎస్ పీడీ జీ.ఉమాదేవి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వన్‌స్టాప్ సెంటర్‌లో ఖాళీగా ఉన్న సెంటర్‌లో పోస్టును, సైకో పోస్టును, సైకో సోషల్ కౌన్సిలర్ పోస్టులను భర్తీ చేసేందుకు అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఈ పోస్టుల భర్తీకి గతంలో నోటిఫికేషన్ ఇచ్చి ఇంటర్వ్యూలు నిర్వహించటం జరిగిందన్నారు. వన్‌స్టాప్ సెంటర్‌లో ఖాళీగా ఉన్న సెంటర్‌లో పోస్టును, సైకో పోస్టును, సైకో సోషల్ కౌన్సిలర్ పోస్టులను కాంట్రాక్టు లేదా అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన బర్తీ చేయటం జరుగుతుందన్నారు. 18 ఏళ్ళ నుంచి 42 ఏళ్ళ వయస్సు కలిగిన స్థానిక మహిళా అభ్యర్థులు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ పోస్టులకు ఈనెల 10వ తేదీ నుంచి 18వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులను గెజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి విజయవాడ కానూరులోని డోర్ నెంబర్ 6-93 కార్మెల్ చర్చి ఎదురుగా ఉన్న జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సాధికారిత అధికారి కార్యాలయంలో స్వయంగా అందజేయాలని తెలిపారు.

రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉయ్యూరు రెవిన్యూ డివిజనల్ అధికారి బి.ఎస్.హెలోషారూన్ అన్నారు. సోమవారం మండలంలోని గోపువానిపాలెం లో జరిగిన రెవిన్యూ సదస్సు లో ఆమె పాల్గొన్నారు. ఈ సమావేశంలో 12 సర్వేలుకు సంబంధించి 2 గ్రీవెన్స్ కి అర్జీలు వచ్చాయని తహశీల్దార్ నవీన్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ యార్లగడ్డ భూషయ్య రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

భూ పోరాట యోధుడు కామ్రేడ్ దత్తు

సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి టి.తాతయ్య

విశాలాంధ్ర-కూచిపూడి : చల్లపల్లి జమీందారులతో పేదల కోసంపోరాడి 5 వేల ఎకరాలు పేదలకు పంపిణీ చేయించిన ఘనత నాటి పోరాట యోధుడు కామ్రేడ్ దోనేపూడి దత్తుకే దక్కుతుందని కృష్ణాజిల్లా సిపిఐ సమితి కార్యదర్శి టి. తాతయ్య పేర్కొన్నారు. మొవ్వ మండలం కూచిపూడి-పెదపూడి సెంటర్లోనిచలసానికాంచనరావు సిపిఐ కార్యాలయంలో కృష్ణా జిల్లా సమితి ఆధ్వర్యంలోనిర్వహించినఅరుణతార ఉద్యమాలనేత దోనేపూడిదత్తు 31వ వర్ధంతి సందర్భంగా సోమవారం జరిగిన సభా కార్యక్రమంలో ప్రసంగించారు. సీపీఐ అభి వృద్ధికి ఎనలేని కృషి చేసి చివరివరకుపార్టీనిడనే కొనసాగి భూస్వాముల ఎత్తుగడలకు వ్యతి రేకంగా పేదల అభ్యున్నతికి పరితపించిన దత్తు అభినందనీయులన్నారు. నిస్వార్థ ప్రజాసేవ కులైన ఆయన సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై గ్రామాభివృద్ధికి ఎనలేని సేవ చేశారని, నిరా డంబరులైన దత్తు అడుగుజాడలలో యువత కొనసాగి ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. వచ్చే ఏడాది 32వవర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన పేరిట నిర్మించిన స్మారక స్థూపాన్ని సర్వాంగ సుందరంగా రూపొందించి ఘనంగా నిర్వహించడానికి కృషి చేస్తామన్నారు. పామర్రు నియోజకవర్గ ప్రత్యేక ఆహ్వానితులు పరుచూరి అజయ్ స్వాగతం పలికి ప్రసంగించిన ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాస రావు, సహాయ కార్యదర్శులు కోసూరు వెంకట అప్పారావు, చందోలు నాగేశ్వరరావు, శాఖా కార్యదర్శులు కొండా నాగేశ్వరరావు, బోరుకాటి నరసింహరాజు, నందం వెంకటేశ్వరరావు, రైతు సంఘ రాష్ట్ర నేత హనుమానులసురేంద్రనాథ్ బెనర్జీ, గుత్తికొండ రాము (సర్పంచ్), పామర్రు నియోజకవర్గ సమితిసభ్యుడుకారక్ల చంద్రశేఖర్, బల్లాసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దోనేపూడి దత్తుస్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో సీనియర్ కామ్రేడ్లు కొండా నాగేశ్వరరావు, కాకుళ్ళ జగన్మోహ నరావులను శాలువాలతోపూలదండలతో పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఇద్దరికీచెరొక వెయ్యి రూపాయలు ఆర్థిక సహకారాన్ని అందజేసి అభినందించారు.

ఘనంగా ఘంటసాల జయంతి

విశాలాంధ్ర-విజయవాడ: ఘంటసాల సంగీత కళా సమితి, విజయవాడవారు గాన గంధర్వ ఘంటసాల వెంకటేశ్వరరావు 102వ జయంతి సందర్భంగా హనుమంతరాయ గ్రంథాలయం, గాంధీనగర్‌లో శ్రీ ఘంటసాల జయంతి ఉత్సవ కార్యక్రమం సంస్థ కార్యదర్శి పి.వి.ఎస్.ఎన్.శర్మ ఘనంగా చేశారు. ఈ సందర్భంగా ఎమ్.కృష్ణమాచార్యులు, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు, సాహితీ వేత్త స్వర్ణ మంగళంపల్లి, శాస్త్రీయ, లలిత, సినీ గాయని గార్లకు ఘంటసాల అవార్డు-2024 బహుకరించారు. నారుమంచి శ్రీనివాస మూర్తి డ్రమ్స్ వాయిద్యకారులు, రాజగోపాలాచారి, తబలా వాయిద్యకారులకు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు హాజరై కళాకారులను అభినందించారు. సినీ సంగీత విభావరిలో స్వర్ణ, దుర్గా సౌజన్య, పద్మజ, స్వాతి, పి.వి.ఎస్.ఎన్.శర్మ, పి. విజయకుమార్, శ్రీహరి, కె.వై. ప్రసాద్, పవన్ కుమార్, ప్రసాద్‌రెడ్డి ఆలపించిన ఘంటసాల పాటల పరిమళాలు ఆహుతులను అలరించాయి.

దబ్బాకుపల్లిలో రూ.36.50 లక్షలు చోరీ

విశాలాంధ్ర-వత్సవాయి : దబ్బాకుపల్లిలో సోమవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో భారీ చోరీ జరిగింది.. గ్రామానికి చెందిన షేక్. మౌలాసా అలియాస్ బుడే ఆటో మెకానిక్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఉదయం బుడేపని నిమిత్తం వెళ్లడంతో అదునుగా భావించిన దొంగలు ఇంట్లో ఉన్న రూ.36.50 లక్షలు చోరీ చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో వత్సవాయి ఎస్ఐ ఉమామహేశ్వరరావు జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించి, కేసును దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ఐ తెలిపారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు : ఎస్ఐ రామకృష్ణ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ఆటోడ్రైవర్లు నిబంధనలు పాటించుకుంటే చర్యలు తప్పవని ఎస్ఐ రామకృష్ణ హెచ్చరించారు. విస్సన్నపేట పోలీస్‌స్టేషన్‌లో ఆయన పలువురు ఆటో డ్రైవర్లకు సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. రేడియం స్టిక్కర్లతో వాహనం వెనుక సూచికలు తప్పనిసరిగా ఉండాలన్నారు. రహదారి మార్జిన్లలో ఆపి, ప్రజలను ఇబ్బందులకు గురి చేయటం తగదన్నారు. కార్యక్రమంలో పలువురు ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వాలి

విశాలాంధ్రబ్యూరో,మచిలీపట్నం : గత ప్రభుత్వం విద్యార్థులకు ఇవాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ రూ.3480 కోట్లు వెంటనే చెల్లించాలని అఖిల భారత విద్యార్థి సంస్థ సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి ఎండి సాధిక్ అన్నారు. సోమవారం మీకోసం కార్యక్రమంలో కృష్ణా జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకుండా విద్యార్థుల భవిష్యత్తును అధూదంలో పడవేశాడని, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయంపై చొరవ తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దాదాపు పది లక్షల మంది విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు. ఏఐఎస్ఎఫ్ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మచిలీపట్నం టౌన్ అధ్యక్షులు ప్రకాష్ బాబు, గుడివాడ పట్టణ కార్యదర్శి ప్రకాష్, క్రిష్ణ యూనివర్సిటీ విభాగ ఏఐఎస్ఎఫ్ నాయకులు బాలు, కమల్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గన్నవరం : రైతులు ఎన్ఆర్ఈజీఎస్ పథ కాలు సద్వినియోగం చేసుకోవా లని ఉపాధి హామీ పథకం ఈసి శ్రీనివాసరావు అన్నారు. సోమ వారం గుడవల్లి, నిడమనూరు, ఎనికేపాడు ప్రసాదంపాడు, రామవర్పపడు పంచాయతీ కార్యాలయంలలో రైతులతో ఉపాధిహామీ పథకంలో నిధిలు గురించి వివరించారు. చెరువు పూడిక,చెరువు కంచె వేసానికి నిధులు ఉపయోగించుకోవాలని, అలాగే రైతులు పశువులకు షెడ్లు వేయటానికి ఉపాధి హామీ నిధులు ఉపయోగించుకోవాలని రైతులు షెడ్ వేయటానికి సొంత భూమి ఉండాలని దానిసంబంధించిన దస్తవేదులు తప్పక ఉండని సూచించారు. ఈ కార్యక్ర మంలో గుడవల్లి సర్పంచి కొలుసు సముద్ర వేణి, కార్యదర్శి యం చింతలమ్మ, నిడమనూరు సర్పంచి శీలం రంగారావు కార్యదర్శి ఎన్ నరసింహారావు, ఎనికేపాడు సర్పంచి రాచమళ్ల పూర్ణచంద్రావు,ఈ ఓ సోమ విద్యాదర్,యంపిటిసి సభ్యులు రాచమల్లా రత్నకుమారి, మాదు సుబ్బారావు,వార్డు సభ్యులు సర్పంచి, కార్యదర్శి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పారిశుద్ధ్య ఔట్సోర్సింగ్ కార్మికుల జీతాలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వన్‌టౌన్ వీఎంసీ సర్కిల్-1 కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు మాట్లాడుతూ ఇంటి అద్దెలు, కరెంటు బిల్లులు, నిత్యవసరాలను చెల్లించుకోవాలంటే జీతాల మీద ఆధారపడి జీవించే పారిశుధ్య కార్మికులు సకాలంలో జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీస వేతనం అమలు చేయకుండానే అరకొర జీతాలతో పనిచేస్తున్న కార్మికులకు ఇవ్వాల్సిన జీతాలు కూడా సక్రమంగా చెల్లించకపోతే ఎలా జీవించగలరో ఆలోచించాలని నిలదీశారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్‌విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా మాట్లాడుతూ ఐదు నిమిషాలు సమయం ఆలస్యమైనా ఆరోజు విధుల్లోకి తీసుకోకుండా నిబంధనలతో పనులు చేయించుకుంటున్నప్పుడు జీతాలు మాత్రం ఎందుకు సక్రమంగా చెల్లించటం లేదని ప్రశ్నించారు. ఈనెలలో 9వ తారీకు వచ్చిన ఇంకా నెల జీతం రాకపోవటం బాధాకరమని, కనీస వేతన చట్టం అమలు చేసి రూ.26 వేలు పారిశుధ్య కార్మికుల జీతం పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు జక్కి జేమ్స్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్, కొండా వెంకటేశ్వర్లు, రమణ తదితరులు పాల్గొన్నారు.

అదానీ కుంభకోణంపై విచారించాలి

విశాలాంధ్ర-గుడివాడ : అదానీ గ్రూపు కంపెనీ, క్రోనీ క్యాపిటలిజాన్ని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. స్థానిక గౌరిశంకర పురంలో సోమవారం సీపీఐ, ఏఐటీ యూసీ నాయకులు నిరసన చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్‌బాబు మాట్లాడుతూ అదానీ గ్రూపు కంపెనీ, క్రోనీ క్యాపిటలిజాన్ని ప్రోత్స హించడంలో కేంద్ర ప్రభుత్వం పాత్రపై దార్యప్తు చేయాలని, సంయుక్త పార్లమెంటరీ కమిటిని ఏర్పాటు చేయాలని, మణిపూర్‌లో హింసాత్యక పరిస్థితిలతై పార్లమెంట్‌లో చర్చ, సాయుధ బలగాల ప్రతేక రక్షణ చట్టం ఉపసంరిచాలని, అధిక ధరలను అరిక్టలని, నిరుద్యోగం నిర్మూలించాలని డిమాండ్ చేస్తు నిరసన చేయడం జరిగిందన్నారు. అమెరికాలో కోర్టులో అదానీపై అవినీతి కేసు నమోదయిందని, విద్యుత్ ఒప్పందాల కోసం దాదాపు రూ 2100 కోట్లు మన దేశంలోని 4 రాష్ట్రలో లంచాలుగా ఇచ్చినట్లు అరోపణలపై తదితర వాటిపై సమగ్ర విచారణ చెప్పాటాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ, పి.రంగారావు, జి.నాగశేషు, కె.వెంకయ్య, జోజి, రమేష్, సుభాకార్, నాని, సాంభయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాల రద్దు తగదు : సీపీఐ

విశాలాంధ్ర-విస్సన్నపేట : కేంద్రప్రభుత్వం తీసుకున్న కార్మిక చట్టాల రద్దు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి ఎం.త్యాగరాజు డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రెవిన్యూ కార్యాలయం వద్ద డిమాండ్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం కార్మికచట్టాలను రద్దు చేసి, నాలుగు కోడ్ లుగా విభజించే కార్యక్రమం ద్వారా కార్మిక, రైతు వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అదానితో కుదర్చుకున్న ఒప్పందాలు ఉపసంహరించుకుని, విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో దోపిడీని ఆపాలన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వేగి వెంకటేశ్వరరావు, నందికోళ్ల రాజేష్, వడిత్యా కేశవ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరపురం రెవెన్యూ సదస్సులో మూడు అర్జీలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : రెవెన్యూ సమస్యలు సత్వర పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను మండల ప్రజలు సద్వినియోగించుకోవాలని మండల తహసీల్దార్ వై రంగారావు సోమవారం అన్నారు. మండలంలోని మహేశ్వరపురం గ్రామపంచాయతీ వద్ద జరిగిన రెవెన్యూ సభలో వివిధ సమస్యల నిమిత్తం మూడు అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి సుందరరావు, ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వో దానియేలు, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజారావు, సర్వేయర్ కీర్తి, టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు కలపాల కిషోర్, సర్పంచ్ జువ్వనపూడి రాజు, గ్రామస్తులు వీరంకి శ్రీనివాసరావు, సరిపల్లి బాలాజీ రెడ్డి, కాకుళ్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

జమలయ్య కుటుంబానికి కోగంటి పరామర్శ

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్లకు చెందిన సైకిల్ షాప్ జమలయ్య(58) ఛాతి నొప్పి రావడంతోనే విజయవాడ లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నందు చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు.ఆయన భౌతిక కాయాన్ని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు గుత్త ఓంకార్ లు సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యుల్ని కోగంటి పరామర్శించి వారిని ఓదార్చారు,ఈ కార్యక్రమంలో టిడిపి బూత్ కన్వీనర్ జంపని రాజేంద్రప్రసాద్, బుడ్డి సూర్య ప్రకాశ్, షేక్ ఇమ్రాన్, నాగుల మీరా,రఫీ, మేడి అక్కరావు, రంగశెట్టి నరసింహా రావు,నాగవరపు స్వామి తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

జర్నలిస్టు సునీల్‌దత్‌కు ఏపీయుడబ్ల్యుజే శ్రద్ధాంజలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సీనియర్ జర్నలిస్టు సునీల్ దత్ గుండె పోటుకు గురై అదివారం మృతి చెందారు విషయం తెలుసుకున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు సోమవారం ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించారు. కాళి సునీల్ ఉదయం, ఆంధ్రభూమి, వార్త తదితర దినపత్రికల్లో జర్నలిస్టుగా పనిచేశారు. సొంతంగా ప్రతిబింబం అనే పత్రిక మిత్రులతో కలిసి నిర్వహించారు. గుండె నొప్పికి గురైన సునీల్ ఆదివారం మధ్యాహ్నం అకాల మృతి చెందారు. చిట్టినగర్ బంగారయ్య కొట్టు సందులోని సునీల్ ఇంటికి వెళ్ళి నివాళ్ళు అర్పించిన వారిలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్, ఏపీయూడబ్ల్యూజే కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు, కార్యదర్శి దాసరి నాగరాజు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, యూనియన్ సీనియర్ నాయకులు జి.రఘురాం, ఉండి శ్రీనివాస్, సి.హెచ్ నారాయణరావు తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి రూ.5 వేలు అందజేత

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక అరు ణోదయ కాలనీలో నివాసముంటున్న సంకు తులసి రామ్ అనే నిరు పేద యువ కుడు సోమవారం అకాల మరణం చెందారు. వారివద్ద అంత్యక్రియలకు డబ్బులు లేక ముస్లిం మైనార్టీ హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థను ఆదుకోమని సహాయం కోరారు. సభ్యులందరూ కలసి రూ.5 వేలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ముస్లిం సమైఖ్య వేదిక వారు కూడా కొంత సొమ్ము సాయం చేశారు. వారి కుటుంబ సభ్యులు ముస్లిం మైనారిటీ హెల్పింగ్ హాండ్స్ వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్, అజ్మీతునిస, కాజబి లాల్, నాగూర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ గ్రామ శాఖ ఏర్పాటు

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలం మత్రియ తండా శివారు బీసీ కాలనీలో సిపిఐ.ఏ కొండూరు మండల ఇన్చార్జి కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నూతన పార్టీ శాఖ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ మాట్లాడుతూ నిత్యం పేద ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టు పార్టీలో చేరటం సంతోషంగా ఉందని అన్నారు. కాలనీలోని డ్రైనేజీ.వీధిలైట్లు. మంచినీటి సౌకర్యాలు మెరుగుపరచాలని అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గోగుల రామరాజు, కంది సరోజినీ, రమణ, ఆలకుంట వీరాస్వామి, దుగ్గిరాల సత్యనారాయణ, వెంకటమ్మ, అలకుంట వెంకన్న. ఎ.లక్ష్మి, గోగుల స్వామి, జి.దుర్గ పాల్గొన్నారు. మాకు ఏ చిన్న సమస్య వచ్చినా కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఇప్పటివరకు వచ్చి ఆ సమస్యను పరిష్కరించారని ఆ నమ్మకంతోనే పార్టీ సభ్యులుగా చేరాలని నిర్ణయించుకొని వెంకటేశ్వరరావు. ఆదినారాయణ సమక్షంలో చేరామని వారు తెలిపారు. నూతన గ్రామ పార్టీ శాఖ కార్యదర్శిగా కంది సరోజిని. ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గ్రామ హెల్త్ క్లినిక్ తనిఖీ

విశాలాంధ్ర-కూచిపూడి : కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో వైద్య ఆరోగ్యశాఖ కృష్ణాజిల్లా బృందం పర్యవేక్షణలో నేషనల్ క్వాలిటీ ఎస్యురెన్స్ స్టాండర్డ్స్ (ఎన్ క్యూ ఏ ఎస్)తనిఖీలలోభాగంగా కృష్ణాజిల్లాలోని మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర పరిధిలోని కూచిపూడి ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్(విలేజ్ హెల్త్ క్లినిక్) నువైద్యాధికారుల బృందం (మచిలీపట్నం) డా. ఎం కృష్ణ చైతన్య డాక్టర్ బి క్రాంతి సంధ్య సోమవారం పరిశీలించారు. ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ సెంటర్ భవన ప్రమాణాలను, దానిలో గల వివిధ హంగులను పరిశీలించారు. ఈ బృందానికి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డి. శంకరరావు, పీ.హెచ్.ఎన్.డి శ్రీలక్ష్మి, సూపర్వైజర్స్ బి విజయ కుమార్, కె.విజయ కుమారి, కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్ కే దివ్య, ఏఎన్ఎం దగానివసుంధర, ఆరోగ్య కార్యకర్త కె రామాంజనేయులు, సమీప సచివాలయాల ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు, ఆశా వర్కర్స్ జశాంక, విజయలక్ష్మి, శ్యామల, పద్మజాకుమారి తదితరులు సహకరించారు.

ఆయిల్ ఫామ్ రైతులను కాపాడుదాం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఏపీ ఆయిల్ ఫెడ్ ప్రైవేటీకరణను నిలువరిద్దాం. రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ రైతులను కాపాడుదాం అని భారతీయ కిసాన్ సంఘ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి సహదేవరెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆయిల్ ఫెడ్ ను ప్రైవేటికరించే ప్రయత్నం జరుగుతుందని దాన్ని రైతులందరూ అడ్డుకోవాలన్నారు. ఆయిల్ ఫెడ్ ను ప్రైవేటీకరణ చేస్తే ప్రైవేట్ కంపెనీ చెప్పిన ధర రైతులకు దక్కుతుందని దాని వలన రైతులు తీవ్రంగా నష్టపోవలసి వస్తుందన్నారు. జాతీయ విధానాన్ని రూపొందించడం ద్వారా భయంకరమైన విత్తనం గుత్తాధిపత్యం దాడి నుండి దేశాన్ని రక్షించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని కోరుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు క్రాంతి కుమార్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి కె.మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

నవ ఆవిష్కరణలకు వేదిక.. పాలిటెక్ ఫెస్ట్

రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ జేడీ వి.పద్మారావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : నవ ఆవిష్కరణలకు పాలీటెక్ ఫెస్ట్ ఓ గొప్ప వేదికని.. యువ మెదళ్ల నుంచి వచ్చిన కొత్త ఆలోచనలకు ప్రతిరూపంగా విద్యార్థుల ప్రాజెక్టులు ఉన్నాయని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ జేడీ వి.పద్మారావు అన్నారు. విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రీజనల్ పాలీటెక్ ఫెస్ట్-2024ను రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ జేడీ వి.పద్మారావు, ఎస్‌బీటీఈటీ కార్యదర్శి జీవీ రామచంద్రరావు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ రీజనల్ పాలీటెక్ ఫెస్ట్‌లో ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని ఐదు ప్రభుత్వ, 10 ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు 129 ప్రాజెక్టులను ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు. కళాశాలలో చదువుతున్న సమయంలోనే విద్యార్థులు మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా కొత్త ఆలోచనలకు ఆచరణ రూపమిచ్చి ప్రాజెక్టులను రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఉషారాణి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ విజయసారథి, వివిధ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల హత్యాచారాల పరిశీలనకు నూతన కమిటీ

జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరిగిన హత్యాచారాల కేసుల పరిశీలన, విచారణకు నూతనంగా జిల్లా విజిలెన్స్ మరియు మోనిటరింగ్ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జీ.లక్ష్మీశా సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారు ఐదుగురు సభ్యులుగా నియమించేందుకు సాంఘీక శాఖ జీవో విడుదల చేసినట్లు తెలిపారు. కమిటీ సభ్యుల పదవీ కాలం రెండేళ్లు మాత్రమేనని, కమిటీ సభ్యులుగా నియామకానికి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. దరఖాస్తు ఫారాలు పటమట మారుతీ నగర్‌లోని పంటకాలువ రోడ్డులోని ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ, ఎస్సీ వెల్ఫేర్ అండ్ ఎంపవర్మెంట్ ఈఫీసర్ కార్యాలయం, సాంఘీక సంక్షుమ శాఖ కార్యాలయంలో లభ్యమవుతాయని, పూర్తి చేసిన దరఖాస్తులను తగిన ధృవ పత్రాలతో ఈనెల 14వ తేదీలోపు అందజేయాలని తెలిపారు. వివకాలకు 7075624856 సంప్రదించాలన్నారు.

గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇండియన్ రోప్ స్కిపింగ్ ఫెడరేషన్(ఐఆర్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో గోవాలో పెద్దేం స్పోర్ట్స్ స్టేడియం మపుసలో జరిగిన జాతీయస్థాయి రోప్ స్కిపింగ్‌లో పోటీల్లో కుంచనపల్లి గీతాంజలి స్కూలుకి చెందిన క్రీడాకారులు టి.హేమ శివశంకర్, సీహెచ్ మోక్ష అండర్-10 విభాగంలో స్పీడ్ డబల్ అండర్ ఫ్రీ స్టైల్ కేటగిరిలో గోల్డ్ అండ్ సిల్వర్ మెడల్స్ సాధించారు. వారిని గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ రమాదేవి అభినందించారు.

శివాలయంలో అన్నదానం

విశాలాంధ్ర-మంగళగిరి : శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల అమావాస్య తర్వాత జరిగే అన్నదాన కార్యక్రమం సోమవారం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పందేటి మాట్లాడుతూ భక్తుల సహకారంతో ఈ నెల 3 వేల మందికి అన్నదానం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల కోటేశ్వరరావు, ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ, కాగ్గా శ్రీనివాసరావు, నంగళం ప్రసాద్, పాపిరెడ్డి నాగరాజు, చిరుమామిళ్ల రంగారావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, గూండా రామాంజనేయులు, రెడ్డి వీర రాఘవులు, పంచల శివన్నారాయణ, పాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్షయ బాధితులకు సరకులు పంపిణీ

విశాలాంధ్ర-తెనాలి : గాంధీచౌక్‌లోని ఓంకార్ ఆఫీసు నందు సోమవారం అగాపే లవ్ ఛారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో మానవతా తెనాలి స్వచ్ఛంద సంస్థ ప్రెసిడెంట్ ఓంకార్‌ప్రసాద్ దంపతులు క్షయ వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. టిబి యూనిట్ సూపర్వైజర్ రవికుమార్ మాట్లాడుతూ దాతలు అందిస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఓంకార్ ప్రసాద్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి క్షయ వ్యాధిగ్రస్తులకు తమ వంతు సహాయం చేయాలని కోరారు. క్షయ వ్యాధిని నిర్మూలించే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిబి యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తీర్చడానికే ప్రజాదర్బార్

విశాలాంధ్ర-నూజెండ్ల : ప్రజల సమస్యలు తీర్చడానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాదర్బార్‌లో వచ్చిన వినతిపత్రాలను స్వీకరించి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు మేడం జయరామిరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు జడ్డా సుబ్బులు రామయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి, తహశీల్దార్ జి.రమేష్ కుమార్ పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-తుళ్లూరు : మండలంలోని పెదపరిమి గ్రామానికి చెందిన 30 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. గుంటూరులోని తాడికొండ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెదపరిమి టీడీపీ నాయకులు పుట్టి రామచంద్రరావు, నూతలపాటి రామారావు, ఆర్వల సాంబశివరావు, పోతుగుంట్ల నర్సయ్య పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: ఏఎస్పీ

విశాలాంధ్ర-మంగళగిరి : సైబర్ నేరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ ఎస్పీ రవికుమార్ అన్నారు. సోమవారం మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలోని నిర్మలా ఫార్మసీ కళాశాల లో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు అనే కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ శాఖ సహకారంతో ఈ కార్యక్రమంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు వాటి నివారణ పద్ధతులు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అడిషనల్ ఎస్పీ రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంలో పెరుగుతున్న అవకాశాలను దుర్వినియోగం చేస్తూ వ్యక్తిగత సమాచారం దొంగిలించడం, ఆర్థిక నష్టాలు కలిగించడం వంటి ఘటనలు విపరీతంగా జరుగుతున్నాయని తెలిపారు. బ్యాంకింగ్ దోపిడీలు, మోసపూరిత కాల్స్, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా అప్రమత్తత వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.భార్గవి ట్రైనీ డీఎస్పీ, రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సీహెచ్ వెంకట్ తదితరులు హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కాలేజీ సెక్రటరీ, కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి. ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాముల రెడ్డి, యాంటీ ర్యాగింగ్ కమిటీ కోఆర్డినేటర్ ఎస్.స్వాతి, జి.సాయి శ్రీలక్ష్మి, ఎం.లక్ష్మీ శాంతా తదితరులు పాల్గొన్నారు.

కుంగ్‌ఫు, కరాటేల్లో చిన్నారుల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ నేషనల్ లెవల్ కుంగ్ ఫు, కరాటే చాంపియన్‌షిప్ 2024 చిలకలూరిపేటలో జరిగిన ఈవెంట్స్ పోటీల్లో శ్రీ పాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న ఆకిటి జన్విత్‌భగత్ అండర్-12 విభాగంలో గోల్డ్ మెడల్‌ను, యూకేజీ చదువుతున్న ఆకిటి విష్వ చంద్ర అండర్-8 విభాగంలో గోల్డ్ మెడల్‌ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి విద్యార్థులు ఇటువంటి ఆత్మరక్షణ, మనోధైర్యాన్ని పెంపొందించుకోవడానికి దోహదపడే క్రీడలలో తర్ఫీదు పొందాలని అన్నారు. మెరుగైన శిక్షణ ఇచ్చిన కోచ్ ఎం.కిరణ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గింజుపల్లి వరప్రసాదరావు, అకడమిక్ డైరెక్టర్ లేళ్ళ కృష్ణవేణి, ప్రిన్సిపల్ జంపని పద్మజ, ప్రైమరీ ప్రిన్సిపల్ కర్లపూడి పార్వతీదేవి, కోఆర్డినేటర్స్ దుర్గా శ్యామ్, శ్రీదేవి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం విద్యార్థులను ప్రశంసించారు.

సిట్ పరిధిని పెంచాలి: పౌర సంఘాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరుగా ఉన్న వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలో నియమించిన సిట్ పరిధిని పెంచాలని జన చైతన్య వేదిక, మానవత, అవగాహన, నేస్తం, కోవిడ్ ఫైటర్స్, ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. సోమవారం స్థానిక జన చైతన్య వేదిక హాలులో నిర్వహించిన మీడియా సమావేశంలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ రేషన్ బియ్యంను రాష్ట్రంలో 80 శాతం లబ్ధిదారులు వినియోగించుకోవడంలేదని, కేవలం 10 రూపాయల లోపు ధరలకే దళారీలకు అమ్ముకుంటున్నారని అన్నారు. స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యేలకు, అధికార యంత్రాంగానికి ఆదాయ వనరుగా మారిందన్నారు. ప్రతి మండలానికి ఒక్క ఏజెంట్‌ను నియమించుకొని వారి నుండి ప్రతి నెల లక్ష రూపాయలు దండుకుంటున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏడాది రూ.12,800 కోట్లు రేషన్ బియ్యం పై ఖర్చు చేస్తున్నాయని ఇందులో రూ.10వేల కోట్లు దళారుల చేతుల్లోకి పోతూ ప్రజాధనం వృథా అవుతుందన్నారు. వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం అవినీతి మూలాలలోకి వెళ్లాలని రేషన్ షాప్ డీలర్ నుండి మండల స్థాయి,జిల్లా స్థాయి దళారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రేషన్ షాప్ దారులు ప్రతి నెల రెవెన్యూ మామూలు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున చెల్లిస్తున్నారని అధికార పార్టీ ఎమ్మెల్యేలు ప్రతి సంవత్సరం కనీసం 5 కోట్ల రూపాయల దాక దళారీల నుండి వసూలు చేస్తున్నారని జిల్లాస్థాయి పౌరసరఫరాల శాఖ అధికారి నుండి పోస్టింగ్ లలో కనీసం రూ.50 లక్షలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, మానవత డైరెక్టర్ యన్.సాంబశివరావు, ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి, నేస్తం సహ వ్యవస్థాపకులు టి.ధనుంజయ రెడ్డి, కోవిడ్ ఫైటర్స్ అధ్యక్షులు అల్లా బక్ష, ప్రోగ్రెసివ్ ఫోరం ఉపాధ్యక్షులు కేవీబి మురళీ కృష్ణారావు పాల్గొన్నారు.

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ నేతృత్వంలో మాజీ యూపీఏ ఛైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యులు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, పార్టీ నాయకులు గద్దం పాల్ విజయ్ కుమార్, బిళ్ళా సునీల్, రాచకొండ జాన్ బాబు, కూచిపూడి విజయ, షేక్ నాగూర్ బాబు, షేక్ సుభాని, షేక్ మహమూద్, షేక్ కరీమ్, తిరుమలరావు, షేక్ ఖాదర్‌వలి, సీతారాం, నందూరి జయపాల్, గుప్తా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చరణ్, గిరీష్ లకు పికిల్ బాల్ టైటిల్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: వి.వి.వి. హెల్త్ హబ్ గుంటూరు, డెకాథ్లాన్ గుంటూరు వారి ఆధ్వర్యంలో స్థానిక జేకేసీ కళాశాల రోడ్డులోని హనుమయ్య నగర్ ఒకటో లైన్ లోపల వివివి హెల్త్ హబ్‌లో జరిగిన గుంటూరు ఓపెన్ పికిల్ బాల్ టోర్నమెంట్‌లో పురుషుల ఓపెన్ డబుల్స్ విభాగంలో విజయవాడకు చెందిన గిరీష్ జి, చరణ్ జట్టు విన్నర్స్ టైటిల్ గెలుపొందారు. ఎన్ శ్రీధర్, శివాల జట్టు రమణ టైటిల్ గెలుపొందారు. న్యాయవాది చిగురుపాటి రవీంద్రబాబు, రేమండ్స్ షోరూమ్ అధినేత, వి.వి.వి. హెల్త్ హబ్ డైరెక్టర్ టి.అరుణ్ కుమార్, డాక్టర్ రసూల్ విజేతలకు మెడల్స్‌ను సర్టిఫికెట్ బహుకరించారు. కార్యక్రమంలో వివి హెల్త్ హబ్ డైరెక్టర్ హరికృష్ణ (బాలు), టెన్నిస్ కోచ్ జి వి ఎస్ ప్రసాద్, డికాత్ లాన్ కు చెందిన రోషిని, కోచ్‌లు పి.ఆనంద్ కుమార్ నాగరాజు, అరుణ్ కుమార్, చరణ్ పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదు పరిష్కారం కావాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కు వచ్చే ప్రతీ ఫిర్యాదు పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన 51 మంది అర్జీదారులు తమ వినతులను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు అందించారు.

ద్వేషించే వారిని ప్రేమతో గెలవాలి



విశాలాంధ్ర-తెనాలి : ద్వేషించే వారిని ప్రేమతో గెలవాలి, శత్రువును స్నేహంతో గెలవాలని బెంగళూరు బానీ వ మొహ్తమిమ్ దారుల్ ఉలూమ్ జకరియ్యకు చెందిన మౌలానా పీఎం ముజ్జమ్మిల్ సాహబ్ అన్నారు. స్థానిక చెంచుపేటలోని ఈద్గా మైదానంలో పట్టణానికి చెందిన మజ్లిస్-ఉల్-ఉలమా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పొద్దుపోయిన తరువాత అజీముష్షాన్ జల్సా ఇస్లాహే ముఆషిరా పేరుతో జరిగిన ఇస్తెమాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇస్తెమాకు నందులపేటలోని ఆయేషా సిద్దికా మసీదుకు చెందిన ఇమామ్ ముఫ్తీ ముహమ్మద్ ఇర్ఫాన్ సాహబ్ అధ్యక్షత వహించారు. ముజ్జమ్మిల్ తన ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ యువత సాధించవలసిన లక్ష్యాలను మరచి సెల్‌ఫోన్‌లో కాలం గడుపుతూ కాలాన్ని వృథా చేయరాదన్నారు. తల్లిదండ్రులు, గురువు, అల్లాహ్‌తో పాటు వృద్ధుల ఎడల దయ, కరుణ కలిగి ఉండాలి. దివ్య ఖురాన్‌ను అవగాహనతో చదవాలి. అందులో ఉన్న విషయాన్ని తెలిసిన భాషలో అనువదించుకుని చదివి ఇస్లాం సూత్రాల ఎడల అవగాహన పెంచుకోవాలి. ఆధ్యామిక విద్యతో పాటు పాఠశాల విద్య కూడా చదివి ఉన్నత స్థాయికి చేరుకుని ఉత్తమ పౌరులుగా ఎదిగి దేశసేవ చేయాలి. యుక్తవయస్సు రాకుండానే ప్రేమ, పెళ్ళి అంటూ మాయాజాలంలో పడకుండా తల్లిదండ్రులు మీకోసం చేస్తున్న త్యాగాలను గుర్తెరిగి యువత అల్లాహ్ మార్గంలో నడుస్తూ లక్ష్యసాధనవైపుకు పయనించాలని ముజ్జమ్మిల్ సాహబ్ అన్నారు. అమరావతి లాం లోని మదర్సా జియావుల్ ఖుర్‌ఆన్‌కు చెందిన ముఫ్తీ మహమ్మద్ ఆసిఫ్ మాట్లాడుతూ జీవితంలో నిత్యం అనేక సమస్యలు రావడం వల్ల మానసిక ఒత్తిడికి అందరూ గురౌతున్నారు. దివ్య ఖురాన్ పఠనం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని మహమ్మద్ ఆసిఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్-ఉల్-ఉలమా సంస్థ పట్టణ అధ్యక్షుడు ముఫ్తీ మహమ్మద్ అల్లావుద్దీన్, కార్యదర్శి ముఫ్తీ నజీర్, ఉపాధ్యక్షుడు ఖారీ ఖమ్రుజమా సాహెబ్, హాఫీజ్ ఇమ్రాన్ బేగ్, నవీద్ ఎక్బాల్, హాఫీజ్ అబ్దుల్ కరీం, ముఫ్తీ మహమ్మద్ ఉస్మాన్, ముఫ్తీ పఠాన్ తాజుద్దీన్ సబీలీ, హాఫీజ్ జుబేర్, హాఫీజ్ అహ్మద్, హాఫీజ్ మహమూద్, హాఫీజ్ ఖమ్రుద్దీన్, మదర్సా ఉలుమల్ ఖుర్ఆన్ ప్రిన్సిపల్ ముఫ్తీ ముజాహిదుల్ ఇస్లాం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పురుషులు, మహిళలు, యువత వేలసంఖ్యలో పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటి, కృష్ణనగర్ మెయిన్‌రోడ్డు, భవ్య క్యాపిటల్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.డి2 రు **దుమావత్ మంత్రు నాయక్ గారి కుమారుడు దుమావత్ రవీంద్ర నాయక్ గారి** సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది-

నా క్లయింటు పేరిట మరియు ఆయన భార్య వెంగడ సరిత దేవి ఇరువురి పేరిట జాయింటుగా గుంటూరు సిటి, నల్లపాడు డి.నెం.120రు, వ.గ.348.6/9 చదరపు గజముల స్థలము అందలి డోరు నెం.26-41-660రుగా గల డాబా యిల్లు కలదు. సదరాస్తికి సంబంధించిన సవరణ **దస్తావేజు నెం.12063/2023** ఒరిజినల్‌ను **ది.21-11-2024**న బండి ముందు ఇంజన్ ట్యాంకు కవరులో పెట్టుకుని వెంకట రమణ కాలనీ 3వ లైనులోని జొన్నా శివనాగేశ్వర రావు గారి రియల్ ఎస్టేట్ ఆఫీసుకి వెళ్లి మరలా నా క్లయింటు బైకుపై కలెక్టర్ ఆఫీసు వద్దకు వచ్చి చూసుకొనగా కనిపించలేదు. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్
కొబ్బాల్డ్‌పేట, గుంటూరు
సెల్ నెం. 93941 55522

క్లీన్ నరసరావుపేటకు అందరూ సహకరించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో రానున్న రోజుల్లో మోడల్ పట్టణంగా క్లీన్ నరసరావుపేట గా తీర్చి దిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. పట్టణం లోని రెడ్డి నగర్ నుండి కోమల రెసిడెన్సీ వరకు మెయిల్ డ్రైన్ కాలువలో నిర్వహిస్తున్న పూడిక తీసే పనులను ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరేతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీంద్ర బాబు మాట్లాడుతూ పట్టణంలోని వార్డుల్లో ప్రతిరోజు స్వయంగా పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నామని, రానున్న రోజుల్లో నరసరావుపేట ను మోడల్ సిటీగా తీర్చిదిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ కోర్టును తొలగించాలి

విశాలాంధ్ర-దుర్గి : పల్నాడు జిల్లా, దుర్గి మండలం, ముటుకూరు గ్రామంలోని జడ్పీ హైస్కూల్ ప్రహరీ గోడ పక్కన జడ్పీ హైస్కూల్ స్థలంలో కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఏర్పాటు చేసిన సెటిల్ బ్యాడ్మింటన్ కోర్టును తొలగించాలని డీబీఎస్ఎస్ సంఘం డిమాండ్ నాయకులు చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విచ్చేసి సమస్యను పరిష్కరించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. ఈ మేరకు డీబీఎస్ఎస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ తహశీల్దార్ ఫణింద్ర కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

స్మార్ట్ విద్యుత్ మీటర్లు బిగించడాన్ని నిలిపి వేయాలి

పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతీ వరప్రసాద్

విశాలాంధ్ర-దాచేపల్లి: రాష్ట్రం లో ఇంటింటికీ స్మార్ట్ విద్యుత్ మీటర్లను బిగించడాన్ని తక్షణమే నిలిపివేయాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాచేపల్లి గ్రామీణ మండలంలోని కేసానపల్లి సీపీఐ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు జిల్లా సమితి సభ్యుడు మురికిపూడి సర్వయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మారుతీ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఇళ్లలో బిగించిన స్మార్ట్ విద్యుత్ మీటర్లను కూడా తొలగించాలని పేర్కొన్నారు. వినియోగదారులపై మోపిన విద్యుత్ ఛార్జీల భారాన్ని కూడా ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఒప్పందాలపై కూడా సమగ్రంగా విచారించి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను కూడా పూర్తిగా అదుపులోకి తీసుకురావాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో పేదలకు 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో నిరు పేదలకు 3 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పేర్కొన్నారు. వాటిలో ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని, ఇసుక, సిమెంటు, ఇనుము, కంకరను ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. అభివృద్ధికి ఆమడ దూరంలో నివసిస్తున్న నిరు పేదల కాలనీలకు కనీస మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. అందులో ప్రధానంగా రోడ్లు, విద్యుత్, తాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సీపీఐ కాలనీల్లో అరకొర వసతులతో దశాబ్దాల తరబడి నివసిస్తున్న పేద కుటుంబాలకు ఇళ్ల స్థల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కేసానపల్లి ఎస్సీ కాలనీలో అర్హులైన నిరుపేద ప్రజల నుంచి ఇళ్ల స్థలాల కోసం అర్జీలు తీసుకున్నారు. సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏఐటీయూసీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, దాచేపల్లి మండలం సీపీఐ శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు, గురజాల నియోజకవర్గ ప్రాంతీయ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, మాచర్ల నియోజకవర్గ ప్రాంతీయ కార్యదర్శి మేకపోతుల శ్రీనివాస రెడ్డి, ఏఐటీయూసీ గురజాల నియోజక వర్గ అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి, సీపీఐ సీనియర్ నాయకులు తెలనాకుల సత్యనారాయణ, బుర్రి కృష్ణారెడ్డి తదితరులు మాట్లాడారు. సీపీఐ కేసానపల్లి శాఖ కార్యదర్శి మీసాల రాజశేఖర్, రైతు సంఘం కార్యదర్శి శ్రీపతి కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం ప్రాంతీయ కార్యదర్శి వైవీ ఆనంద్ కుమార్, శాఖ సభ్యులు కొర్రపాటి రాయన్న, వరికుప్పల శ్రీనివాస రావు తదితరులు సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, మహిళలు, కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - వినుకొండ : కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించారు. వినుకొండ నరసరావుపేట రోడ్డులోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సోనియా గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆడపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీని ముందుండి నడిపిస్తూ వయసును ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా అహర్నిశలు శ్రమిస్తున్న సోనియా అభినందనీయమని అన్నారు. ఎస్కే బాషా, పిడుగు విజయ్, కందుల దేవ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వాసవీ సమితి సమాఖ్య అధ్యక్షునిగా పుల్లారావు

విశాలాంధ్ర-దాచేపల్లి: జిల్లా వాసవీ సేవా సమితి సమాఖ్య అధ్యక్షునిగా దాచేపల్లికి చెందిన గరిణే పుల్లారావు నియమితులయ్యారు. సోమవారం నరసరావుపేటలో జరిగిన సమాఖ్య సభ్యుల సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గరిణే మాట్లాడుతూ జిల్లాలో సమాఖ్య అభివృద్ధితో పాటు మరింత బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. దీనిలో భాగంగానే మిగతా కమిటీ సభ్యులను కూడా త్వరలో నియమించనున్నట్లు చెప్పారు. అనంతరం పుల్లారావును స్థానిక ఆర్య వైశ్య సంఘీయులు అభినందించారు.

పవన్ కళ్యాణ్‌కు కేంద్రం జెడ్ క్యాటగిరి భద్రత కల్పించాలి : ఆళ్ల హరి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను చంపేస్తామంటూ డిప్యూటీ సీఎం పేషీకి ఆగంతకుడు ఫోన్ చేసి బెదిరించటాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీరియస్‌గా తీసుకోవాలని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ కు జెడ్ క్యాటగిరి భద్రతను కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని అయన కోరారు. సోమవారం పవన్ కళ్యాణ్‌ను అసభ్యకరంగా తిడుతూ అసభ్యకరమైన సందేశాలు పంపటంతో పాటూ ఆయన్ను చంపేస్తామంటూ ఆగంతకుడి నుంచి ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫోన్ కాల్ రావటంపై అయన ఆందోళన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటినుంచి రాష్ట్ర సంపదను అక్రమ మార్గాల్లో దోచుకుంటున్న రేషన్, డ్రగ్స్, ఎర్ర చందనం మాఫియాలపై పవన్ కళ్యాణ్ ఉక్కుపాదం మోపారన్నారు. నీతి నిజాయితీ, నిబద్ధతతో పారదర్శక, జవాబుదారీ పాలనను పవన్ కళ్యాణ్ అందిస్తున్నారని, దీన్ని జీర్ణించుకోలేని రాజకీయ ప్రత్యర్థులు అరాచక శక్తులతో చేతులు కలిపి పవన్ కళ్యాణ్ ప్రాణాలకు ముప్పు కలిగించే ప్రమాదముందన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లు తొలగించాలంటూ ధర్నా

విశాలాంధ్ర-రొంపిచర్ల: గ్రామాలలో ప్రభుత్వం బిగించిన విద్యుత్ స్మార్ట్ మీటర్లు తొలగించాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు సిపిఐ జిందా బాద్, విద్యుత్ స్మార్ట్ మీటర్లు తొలగించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా సామాన్య ప్రజలపై భారాలు మోపుతుందని అన్నారు. విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలు నడ్డి విరుస్తుందని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని అన్నారు. అనంతరం తహసీల్దార్ బి.నిర్మలకు వినతిపత్రం అందజేసినారు. తొలుత తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యానారాయణరాజు, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ మండల కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి, మండల నాయకులు మధుసూదనరావు, మత్తయ్య పాల్గొన్నారు.

వాసవి క్లబ్ అధ్యక్షులుగా రవితేజ

విశాలాంధ్ర-మాచర్ల: వాసవీ క్లబ్ మాచర్ల చెన్నకేశవ నూతన కార్యవర్గం ఎంపిక పట్టణంలో సోమ వారం జరిగింది. క్లబ్ ప్రెసిడెంట్‌గా భవ నాసి రవితేజ, సెక్రటరీ బత్తుల వీరబ్రహ్మం, కోశాధికారి బచ్చు రాజ్ కుమార్, జాయింట్ సెక్రటరీ మేడం శివరామకృష్ణలను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను సత్కరించి మెమెంటో అందజేశారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన LIC Housing Finance Limited వారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి గాలం వెంకట సత్య శివనాగన్ మరియు రంగ కృష్ణమూర్తి గార్లు ది.03-03-2021న విక్రయ దస్తావేజు నెం.5264/2021 యస్.ఆర్.ఓ.నరసరావుపేట ద్వారా తాడికొండ తులసీ వెంకట చంద్రశేఖర్ గారి తరపున జి.పి.ఏ ఏజెంట్ అయిన చింతా శ్రీనివాసరావు గారి వద్ద నుండి క్రయం పొంది సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజులలో విక్రయ దస్తావేజు నెం.1420/2013 మరియు రిజిష్టరు అగ్రిమెంట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ద.నెం.1421/2013 యస్.ఆర్.ఓ. నరసరావుపేట గల దస్తావేజులు పోయినవని, దొరకలేదని దొరికిన వారు తెచ్చి ఇవ్వగలరని తెలిపియున్నారు. అట్టి ఆస్తిని కొత్తమాసు వెంకట శివకళ్యాణ్ చక్రవర్తి గారు కొనుగోలు నిమిత్తం ఋణం కొరకు నాక్లయింటును సంప్రదించియున్నందున దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అక్షేపణలు, లావాదేవీలు, కోర్టు జప్తులు, తనఖాలు, ఇతర క్లయిములు వగైరాలు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 15 రోజులలోగా నాకు గాని, నాక్లయింటుకు గాని వ్రాతపూర్వక మైన ఆధారములతో తెలియజేయగలరు. గడువులోగా ఎటువంటి క్లయిములు వగైరాలు రాని యెడల నిష్పేచిఆస్తిగా భావించి నాక్లయింటు అయిన యల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి నుండి కొత్తమాసు వెంకట శివకళ్యాణ్ చక్రవర్తి గారు ఋణం పొందెదరని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తిని గాని, నా క్లయింటు హక్కులను గాని బైండ్ చేయజాలవు.

ఎ-షెడ్యూలు: నరసరావుపేట రి.డి., డి.టో. సబ్.డి.లో చేరిన నరసరావుపేట మున్సిపల్ లిమిట్స్ లోని సత్తెనపల్లి రోడ్డుకు తూర్పు వైపున గల 19వ లొకాలిటీ,నరసరావుపేట మున్సిపల్ పాత వార్డు 2, కొత్తవార్డు 32, ప్రస్తుత వార్డు నెం.1రు. పాత సర్వే నెం.126బిరు య.1-01ట్లులోని బ్లాకు నెం.2/1రు టి.యస్. నెం.3/3రులోని చ.గ.4840లున్నూ టి.యస్.నెం.3/4రులోని చ.గ.1750లున్నూ వెరశి చ.గ.6590లు ఖాళీ స్థలంలోని మింజుమలె ఆస్థికి **హద్దులు:తూర్పు:** సకిల శివన్నారాయణ,గోనం వెంకట రమణ సురేష్ గారల స్థలం హద్దు, అ.173-9లు, **దక్షిణం:** కాలనీ హద్దు,అ.170-6లు,**పడమర:** టి.తులసి వెంకట చంద్ర శేఖర్ వగైరాలు స్థలం,అ.175-6లు, **ఉత్తరం:** అ.30లు వెడల్పు రోడ్డు,అ.171-6లు,ఈ హద్దుల మధ్య చ.గ.3317-87లు స్థలంలో అనిర్దిష్టపు అవిభాజ్యపు స్థలం చ.గ.2లు కారు పార్కింగ్‌తో సహా స్థలభాగంచ.గ.41-47లు అందుకు దామాషాగా రాబడే అందలి సమస్త హక్కులతో సహాయున్ను.

బి-షెడ్యూలు: పై కనబరిచిన ఆస్థిలో మెసర్స్ ఆదిత్య అపార్టుమెంటు వారు నిర్మించిన **"ఆదిత్య అపార్ట్ మెంటు"** లోని 3వ ఫ్లోరు లోని ఫ్లాటు నెం.401రు చ.అ.1126లు యావద్విశిష్టములతో సహా గల ఫ్లాటుకు **హద్దులు. తూర్పు:** కామన్ కారిడార్,**దక్షిణం :** ఆదిత్య అపార్టు మెంటు వారి ఓపెన్ ఏరియా, **పడమర:** ఆదిత్య అపార్టుమెంటు వారి ఓపెన్ ఏరియా, **ఉత్తరం:** ఓపెన్ ఏరియా బిట్వీన్ ఫ్లాటు నెం.401రు మరియు ఫ్లాటు నెం.402రు.

కె.యన్.యం. కిషోర్, అడ్వకేట్
బృందావన్ గార్డెన్స్, 3వ లైను,గుంటూరు. సెల్: 9848570106

బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా మా క్లయింటు మద్దుల శ్యామ సుందర్ యావన్మందికి బహిరంగపరచునది ఏమనగా. మాక్లయింటు తండ్రి గారైన మద్దుల వెంకటకృష్ణారావు గారిని మాక్లయింటు తరపున జనరల్ పవర్ ఆఫ్ అటార్నీగా నియమిస్తూ, అందలి అంశములకు లోబడి ఏజెంటుగా వ్యవహారించేందుకు మాక్లయింటు ది.21.09.2012న వ్రాతపూర్వక ఏర్పాటునుచేసిఉన్నాను. సదరు యేర్పాటు ది.08.11.2013న ఫైలు నెం.G1/2222/2013 గా ఇంపౌండు చేయబడినది. దరిమిలా నేటి కాలానికి మాక్లయింటు తండ్రి గారు ప్రస్తుతము వయోభారముచేత. కొన్ని వ్యవహారములను నిర్వర్తించుటయందు లోపము చేయుచున్నందున, వేరు మార్గము లేక సమర్ధవంతముగా మాక్లయింటు తరపున వ్యవహారములను సదరు పవర్ ఆఫ్ అటార్నీ క్రింద నిర్వర్తించు విధుల నుండి మాక్లయింటు తండ్రి గారిని తప్పిస్తూ, ఇందుతో యావన్మందికి తెలియపరచడమైనది. కనుక నేటి మొదలు ఎట్టి విధమైనటువంటి లావాదేవీలు మాక్లయింటు తండ్రిగారి తో సదరు పై తెలిపిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని అనుసరించి చేసిన చెల్లుబాటు కానివని, సదరు లావాదేవీలకు మాక్లయింటు బద్ధుడుకాడని, అట్టి లావాదేవిల లోని ఏవిధమైనటువంటి విషయములు మా క్లయింటు యొక్క హక్కులను భంగపరచజాలవని, అన్యముగా వర్తించినవారు ముందస్తు మోసపూరిత కుట్రతో వ్యవహరించినవారని, చట్టపరమైన క్రిమినల్ చర్యలను సంబంధితముగా అవసరమైన అన్ని న్యాయపరమైన చర్యలను తీసికొనుటకు మాక్లయింటు ఇందుతో ప్రకటించుచున్నారు. కనుక ఈ విషయమై మాక్లయింటును సంప్రదించక ముందస్తు వ్రాతపూర్వక అనుమతి పొందక ఎటువంటి చర్యలనుచేపట్టిన, అవి చెల్లుబాటు కాని చర్యలు, ఈ బహిరంగ ప్రకటన భారతీయ చట్టములకు అందలి అంశములకు లోబడి తదనుగుణముగా ఇవ్వబడినది.

అనాసవరపు శశికాంత ఫణి, జి.హెచ్.టి.వి. ప్రసాదరావు, ఎం. శ్రీవిద్య న్యాయవాదులు.
4వ లైను, పోలేరమ్మ గుడి వద్ద, ఏ.టి. అగ్రహారం, గుంటూరు. సెల్: 8074876238

CHANGE OF NAME

I, SK MUNEER AHMAD S/o. Shaik Gouse, R/o. D.No.70-18-1979/1, 1/2 Line, Shaba Hussain Nagar, Ponnur Road, Guntur - 522003, Guntur District A.P. I have changed my name from **SK MUNEER AHMAD** to **SHAIK MUNEER AHMAD** (New Name). Hereafter I will be called as **SHAIK MUNEER AHMAD.**

ORIGINAL COMMERCIAL PILOT LICENCE MISSING

I, **BATHINI LOKESH** S/o Bathini Manikyala Rao, Age - 29, R/o D.No. 11-15-8/B, Ramireddypet, Narasaraopet Town, Palnadu Dist. A.P. -522601.

I Lost my **Original Commercial Pilot Licence issued by Civil Aviation Authority, New Zealand bearing licence No. 98436 issued on 09-05-2024.** While i was taking xerox at Ramireddypet, Narasaraopet on 05-12-2024. After several attempts I could not trace it out. If anybody found please contact above address or given below number.

BATHINI LOKESH Cell: 7680808807

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్

(ప్రభుత్వ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే నడపబడుతున్న సంస్థ)
అడిగొప్పల బ్రాంచి, భారత్ గ్యాస్ ఆఫీస్ బిల్డింగ్ ప్రక్కన, పై అంతస్తు,
దుర్గి (గ్రామము & మండలం), పల్నాడు జిల్లా. ఫోన్స్: 08642-256830, 9100910451.

స్వాధీనత ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత : శ్రీ జక్కా రమేష్, తండ్రి : యల్లమందయ్య,** నివాసము : గాజాపురం, దుర్గి మండలం, పల్నాడు జిల్లా, **2) శ్రీ జక్కా కోటేశ్వరరావు, తండ్రి : యల్లమందయ్య,** నివాసము : గాజాపురం, దుర్గి మండలం, పల్నాడు జిల్లా, **హామీదారు : శ్రీ అరిగల ఏడుకొండలు, తండ్రి : గోవిందయ్య,** నివాసము :ధర్మవరం గ్రామము, దుర్గి మండలం, పల్నాడు జిల్లా, **తనఖాదారు : శ్రీ జక్కా రమేష్, తండ్రి : యల్లమందయ్య,** నివాసము : గాజాపురం, దుర్గి మండలం, పల్నాడు జిల్లా వారు నోటీసులో తెలిపిన బకాయి సొమ్ము **రూ.7,34,880/- (అక్షరాల ఏడు లక్షల ముప్పైనాలుగు వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రము) మరియు తదుపరి జమకూడు వడ్డీ** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.06-02-2024 న డిమాండు నోటీసు జారీ చేయడమైనది.**

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువన పేర్కొన్న ఆస్తిని **ది.07-12-2024న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతకు, హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇచ్చి తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా **రూ.7,21,587.58 పై॥ (అక్షరాల ఏడు లక్షల ఇరవైఒక్క వేల ఐదు వందల ఎనభైఏడు రూపాయలు మరియు పైసలు యాభైఎనిమిది మాత్రము)** మరియు వడ్డీ మరియు ఇతర ఖర్చులు **తేది.30-11-2024** నుండి **చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు** వారి ఛార్జికి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తులను గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరములు

పల్నాడు జిల్లా మరియు మాచర్ల రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, సర్వే నెం.198/4 నందు ఫ్లాట్ నెం./హౌస్ నెం.6-133 లోని 242 చ॥గ॥ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **షెడ్యూలు ఆస్తికి హద్దులు : తూర్పు :** జక్కా యల్లమంద ఇల్లు; **దక్షిణం :** బానావత్ కోమటి నాయక్ ఇల్లు, **పడమర :** ఎలిమెంటరీ స్కూల్ కాంపౌండ్, **ఉత్తరం :** బజారు.

తేది : 07-12-2024, స్థలము : అడిగొప్పల సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, అడిగొప్పల బ్రాంచి, పల్నాడు జిల్లా.

దద్దరిల్లిన 'తాలూకా'లు

- జిల్లాలో పెద్దఎత్తున నిరసనలు
- అదానీ అవినీతిపై ఆగ్రహావేశాలు
- మణిపూర్ ఘటనలపై చర్చకు డిమాండ్
- కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టిన సీపీఐ శ్రేణులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అదానీ గ్రూపు కంపెనీల అవినీతి, తప్పిదాలు, క్రోనీ క్యాపిటలిజాన్ని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై దర్యాప్తు చేయాలని, అందు కోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని, మణిపూర్‌లో హింసాత్మక పరిస్థితులపై చర్చ జరపాలని, సాయుధ బలగాల ప్రత్యేక రక్షణ చట్టం(పీఎఫ్ఎస్‌పీఏ) ఉపసంహరించాలని, అధిక ధరలను అరికట్టాలని, నిరుద్యోగం నిర్మూలించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ దేశ వ్యాప్తంగా చేపట్టిన డిమాండ్ డే కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లాలోని ఆయా తాలూకా కార్యాలయాల వద్ద సోమవారం పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. గుంటూరులో జరిగిన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పాల్గొన్నారు. అదేవిధంగా మిగిలిన ప్రాంతాలలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేశారు.

మంగళగిరిలో..

దేశవ్యాప్త పిలుపులో భాగంగా సీపీఐ సోమవారం మంగళగిరిలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద డిమాండ్స్ డే సందర్భంగా సోమవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ అదానీ కంపెనీ గ్రూపులపై జరిగిన అవినీతిపై కేంద్ర ప్రభుత్వం సంయుక్త పార్లమెంట్ కమిటీ వేయాలన్నారు. అదేవిధంగా మణిపూర్‌లో జరుగుతున్న అమానుష దాడులు, సంఘటనలపై పార్లమెంట్‌లో చర్చించాలని తిరుపతయ్య డిమాండ్ చేశారు. విద్యుత్తు చార్జీలను పెంచబోమని చెప్పి పెంచుకుంటూ పోయారని ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. లక్షల కోట్ల అవినీతి చేసిన అదానీని ప్రశ్నించలేని కూటమి ప్రభుత్వం మోదీని చూసి భయపడుతుందని ఆయన ఎద్దేవాచేశారు. సాయుధ బలగాల చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకుల పెరుగుదలను నియంత్రించాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గత ప్రభుత్వ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని ఆయన కోరారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శులు కంచర్ల కాశయ్య, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెళ్ళ వెంకటయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, గుంటక సాంబిరెడ్డి, జవ్వాది సాంబశివరావు, ఎస్‌కే కరీముల్లా, ఉయ్యాల సత్యనారాయణ, పంతగాని మరియదాసు, గంజి వెంకయ్య, కటారి జేసుదాస్, భాష, కోడూరి శివాజీ, గోహార్ జానీ, ముక్కంటి, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండికోట దుర్గారావు, బత్తుల మోహనరావు, గజవల్లి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాడికొండ/తుళ్లూరులో..

సోలార్ విద్యుత్తు కొనుగోలులో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీని అరెస్టు చేయాలని సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివశంకరరావు కోరారు. తాడికొండ, తుళ్లూరు తహశీల్దార్ కార్యాలయాల వద్ద సోమవారం డిమాండ్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని మండిపడ్డారు. విద్యుత్తు కొనుగోలులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రూ.1750 కోట్లు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయని, దీనిపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలన్నారు. అధిక ధరలు, నిరుద్యోగ సమస్య నానాటికి పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో శాంతిని నెలకొలపాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, సీపీఐ నాయకులు బండి సాంబయ్య, రేపూడి శ్రీనివాసరావు, కుర్ర అనిల్ కుమార్, రైతు సంఘ నాయకులు చింతల భాస్కరరావు, అనురాధ పాల్గొన్నారు.

పెదకాకానిలో..

డిమాండ్స్ డే సందర్భంగా స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలను నియంత్రించటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. 32 మంది విద్యార్థి, యువజన బలి దానాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే ఆలోచనను విరమించుకోవాలన్నారు. అత్యధిక లాభాలతో ప్రత్యక్షంగాను పరోక్షంగాను సుమారు లక్ష మందికి ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమను కారుచౌకగా బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ ఉద్దేశాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో బిగించిన విద్యుత్ స్మార్ట్ మీటర్లను తీసివేయాలని, స్మార్ట్ మీటర్లను బిగించే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి రెంటాల కుమారి, షేక్ ఆశాబీ, రామిశెట్టి శ్రీనివాసరావు, దర్శి లింగారావు, గోపి, సుబ్బారావు, సిహెచ్ విజయలక్ష్మి, గంగ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో..

సామాన్య ప్రజలు అధిక ధరలతో అల్లాడుతున్నారని తక్షణమే ఆయిల్, కందిపప్పు నిత్యవసర సరుకు ధరలు తగ్గించాలని, అదానీ గ్రూప్ కంపెనీల అవినీతి తప్పిదాలు, మణిపూర్‌లో హింసాత్మక పరిస్థితులపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని, సాయుధ బలగాల ప్రత్యేక రక్షణ చట్టం ఉపసంహరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ప్రత్తిపాడు మండల రెవెన్యూ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి ఆదేశ్వరరావు, సహాయ కార్యదర్శి అంజిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తన్నీరు ప్రభుదాస్, ఉప్పలపాడు గ్రామ కార్యదర్శి బ్రహ్మయ్య, ఏఐటీయూసీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఏఐటీయూసీ కార్యదర్శి మేడ తాతారావు, నియోజకవర్గ అధ్యక్షులు గోపిరెడ్డి నాగిరెడ్డి, పూర్ణ వీరారావు తదితరులు పాల్గొన్నారు.

పెదకూరపాడులో...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తాలూకా కార్యాలయం వద్ద నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీఐ పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ అదానీ విద్యుత్ ఒప్పందాలకు సంబంధించి నాలుగు రాష్ట్రాల్లో లంచాలు ఇచ్చి తన ప్రాపకాన్ని గడుపుకొనే ప్రయత్నంలో జగన్‌మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు వారికి రూ.17,500 కోట్లు లంచంగా ఇచ్చారని, దీని ఫలితంగా సుమారు 25 సంవత్సరాల పాటు లక్షల కోట్ల భారం ప్రజలపైన పడి విద్యుత్ ఛార్జీలు మోయలేని భారంగా పరిగణించే పరిస్థితి ఉందని అన్నారు. రైతాంగం పండించిన పంటకి గిట్టుబాటు ధర లేదని, అలాగే పెట్టుబడి సాయం కూడా లేదని అన్నారు. మూడు వ్యవసాయ వ్యతిరేక నల్లచట్టాలను దొడ్డిదారిన అమలు చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని విమర్శించారు. రోజురోజుకీ నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతుంటే మూలికే నక్కపైన తాటికాయ పడ్డ చందంగా విద్యుత్ ఛార్జీల భారం విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. స్మార్ట్ మీటర్లు బిగింపు నిలిపివేయాలని, ఇప్పటివరకు బిగించిన స్మార్ట్ మీటర్లు తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు భూముల వేలం వెంటనే నిలిపివేయాలి : గోపిరెడ్డి

విశాలాంధ్ర-నరసరావుపేట: రూరల్ మండలం ములకలూరు గ్రామానికి చెందిన సుమారు 80 మంది రైతులతో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సోమవారం కలెక్టర్ అరుణ్ బాబు ని కలిసి ములకలూరు గ్రామంలో వక్ఫ్ బోర్డు కు చెందిన సుమారు 30 ఎకరాల పీర్లమాన్యం భూములను వేలంపాట వేయకుండా ఆపాలని, ఆ భూమిలో గ్రావెల్ తవ్వకాలు జరగకుండా నిలుపుదల చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.... నరసరావుపేట మండలం ములకలూరు గ్రామంలో పీర్ల మాన్యానికి సంబంధించిన 13 ఎకరాల వక్ఫ్ బోర్డు ఆధీనంలోని భూమిని గత 70-80 సంవత్సరాల నుంచి అక్కడ మైనార్టీ రైతులు ఒక్కొక్కరు 30 సెంట్లు 40 సెంట్లు చొప్పున సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు . ప్రస్తుతం ఈ భూమిని కొందరు తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధుల అండతో ఒకే వ్యక్తి ఆక్రమించాలనే దురుద్దేశంతో వక్ఫ్ బోర్డు అధికారులపైన ఒత్తిడి తెచ్చి ఆ భూమిని వేలం చేయాలని చూస్తున్నారని, 70-80 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న చిన్న, చిన్న రైతులు జీవనోపాధి కోల్పోతారని, ప్రస్తుతం ఈ భూమిని వేలం వేసి టిడిపి వారికి అప్పజెబితే వారు ఆ భూమిలో గ్రావెల్లు తీసి అమ్ముకుంటారని, ఈ భూమి భవిష్య తరాలకు దేనికి పనికి రాకుండా పోతుందని, వెంటనే ఈ వేలంపాటను ఆపాలని కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, కలెక్టర్ సానుకూలంగా స్పందించారని అన్నారు. వెంటనే వక్ఫ్ బోర్డు అధికారులను పిలిచి వేలంపాటను ఆపమని ఆదేశాలిచ్చారని పై అధికారులు మాట్లాడి రైతులకు న్యాయం జరిగేటట్లు చేస్తానని హామీ ఇచ్చారని డాక్టర్ గోపిరెడ్డి అన్నారు.

వైసీపీ కార్యకర్త పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి...

నరసరావుపేట పట్టణ పరిధి వినుకొండ రోడ్ లోని చీకటి కాలనీ కి చెందిన అన్నపురెడ్డి మంగయ్య అనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను వారం రోజుల క్రితం సాయంత్రం పూట గుర్తు తెలియని వ్యక్తులు మాస్కులు వేసుకొని వచ్చి దాడి చేసి కర్రలు, రాడ్లతో విచక్షణారహితంగా కొట్టారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ దాడికి మంగయ్యకు కాళ్ళు చేతులు విరగ్గొట్టడం జరిగిందని,అదే రోజు పోలీసు స్టేషనులో రిపోర్ట్ ఇచ్చామని, ప్రస్తుతం బాధితుడు చికిత్స పొందుతున్నాడని, పోలీస్ వారు కేసు ఫైల్ చేశారని కానీ ఇంతవరకు దోషులను పట్టుకోలేదని, కనీసం ఎవరు దాడి చేశారో కూడా స్పష్టత ఇవ్వడం లేదని, దాడి జరిగి ఇన్ని రోజులు గడిచినా ఈ కేసు విచారణ ముందుకు వెళ్లకపోవడం, చాలా బాధాకరమైన విషయం అని, ఈ విషయాన్ని ఎస్పీకి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములకలూరు గ్రామానికి చెందిన 80 మంది పీర్లమాన్యం రైతులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతిభావంతమైంది శతకసాహిత్యం

యల్లాప్రగడ మల్లికార్జునరావు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు సాహిత్యంలో శతకపద్యం ఎంతో ప్రాశస్త్యాన్ని పొందిందని హిందూ కళాశాల తెలుగు విభాగం అధ్యక్షులు ప్రొఫెసర్ యల్లాప్రగడ మల్లికార్జునరావు అన్నారు. స్థానిక లాడ్జిసెంటర్‌లోని ఏఎల్ బీఈడీ కళాశాల ఆవరణలో గుంటూరు పుస్తక మహోత్సవ వేదికపై అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జరిగిన విద్యార్థులకు శతక పద్య పోటీ కార్యక్రమానికి మల్లికార్జునరావు అధ్యక్షత వహించారు. శతక సాహిత్య ప్రక్రియ శతాబ్దాల తరబడి మన సాహిత్యంలో ప్రత్యేకతను కలిగి ఉందని మల్లికార్జునరావు అన్నారు. శతక పద్యంలో వాస్తవికత, వ్యంగ్యం ఉంటాయని అన్నారు. శతక పద్యం సందేశాత్మకంగా ఉంటూ పాఠకులకు సులువుగా అర్థం అవుతాయన్నారు. తెలుగు సాహిత్యంలో వేమన నుంచి వందలాది కవులు శతక పద్య రచన చేసి చిరకీర్తి పొందారని అన్నారు. ఈ తరం విద్యార్థులు శతక సాహిత్యం చదవాలని మల్లికార్జునరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని తెలుగు పండితులు కణతం నాగేశ్వర రావు నిర్వహించారు. అరసం జిల్లా కార్యదర్శి, న్యాయ వాది బుల్లా రవి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. నగరంలోని వివిధ విద్యాలయాల నుంచి 50 మందికిపైగా విద్యార్థులు పోటీలో పాల్గొని జయప్రదం చేశారు.

నేటి కార్యక్రమం: మంగళవారం సాయంత్రం 6.30 గంటలకు పుస్తక మహోత్సవం వేదికపై ప్రసిద్ధ సాహితీ వేత్త శారద శతజయంతి సభ జరుగుతుంది. అరసం రాష్ట్ర కార్యదర్శి కె.శరచ్చంద్ర జ్యోతిశ్రీ అధ్యక్షత వహించే ఈ సభలో ప్రముఖ కథా రచయిత కాట్రగడ్డ దయానంద ప్రసంగిస్తారు.

ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి : ఎస్పీ

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు అన్నారు. పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఎస్పీ శ్రీనివాసరావు స్వయంగా ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 78 ఫిర్యాదులు అందాయి. ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా అధికారులకు ఎస్పీ సూచించారు.

విశాలాంధ్ర

రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలో శివాజీ బొమ్మ సెంటర్ నుంచి పాత రత్నా టాకీస్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులకు సోమవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బి.శేషన్న శంకుస్థాపన చేశారు. అనంతరం 26వ వార్డులో శానిటేషన్ పనులను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి, అసిస్టెంట్ ఇంజనీర్ సునీల్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సాంబశివరావు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

రైతులపై బాష్పవాయువు దారుణం

విశాలాంధ్ర-దాచేపల్లి : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఢిల్లీలో పాదయాత్ర చేస్తున్న రైతులపై ప్రభుత్వ బలగాలు రబ్బరు బుల్లెట్లు, భాష్పవాయువు ప్రయోగించడాన్ని భారత్ కిసాన్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరాలపాటి జానీ సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, మద్దతు ధరకు చట్టబద్ధత చేయాలని కోరుతూ శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న అన్నదాతలపై ప్రభుత్వమే కాల్పులకు పాల్పడి గాయపర్చడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.

11 నుంచి ఐక్యూ13 విక్రయాలు

విశాలాంధ్ర/గుంటూరు: అత్యంత వేగవంతమైన స్మార్ట్‌ఫోన్ ఐక్యూ 13 విడుదలతో పరిశ్రమ ప్రమాణాలను పునర్నిర్వచిస్తోంది. ఫ్లాగ్‌షిప్ డివైజ్ సాటిలేని పనితీరు, అత్యాధునిక ఫీచర్లు, ప్రీమియం డిజైన్‌ను మిళితం చేస్తుంది. ఐక్యూ13 12జీబీ ర్యామ్%+%256జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.54,999 (ప్రభావం: రూ.51,999), 16జీబీ ర్యామ్%+%512 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.59,999గా ఉంది. లెజెండ్, నార్డో గ్రే అనే రెండు రంగుల్లో ఇది లభిస్తుంది. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్/డెబిట్ కార్డులపై రూ.3,000 ఫ్లాట్ డిస్కౌంట్‌తో పాటు లాంచ్ ఆఫర్లను కస్టమర్లు పొందవచ్చు. నాన్ వివో/ఐక్యూ డివైజ్‌లకు రూ.3,000, వివో/ఐక్యూ డివైజ్‌లకు రూ.5,000 ఎక్స్ఛేంజ్ బోనస్ లభిస్తుంది. అదనంగా, 9 నెలల వరకు నో కాస్ట్ ఈఎంఐ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఐక్యూ13, వివో ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లు, ఐక్యూ ఇ-స్టోర్, అమెజాన్.ఇన్‌లో అందుబాటులో ఉంటుంది. వివో ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లు, ఇతర మెయిన్‌లైన్ స్టోర్‌లలో దాని లభ్యతతో, ఈ విస్తరణ ఐక్యూ పరికరాలను ప్రత్యక్షంగా అనుభవించే, కొనుగోలు చేసే సౌలభ్యాన్ని నిర్ధారిస్తుంది.

ఆటో కార్మికులకు ఇచ్చిన

హామీలు నెరవేర్చాలి: జంగాల

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్: ఆటో కార్మికులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని ఆటో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ది గుంటూరు నగర ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నగర సమితి ఆధ్వర్యంలో గుజ్జనగుండ్ల సెంటర్‌లోని జేకేసీ కళాశాల రోడ్డు వద్ద నూతన ఆటో స్టాండ్‌ను సోమవారం ప్రారంభించారు. యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి మంగా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. యూనియన్ నగర గౌరవాధ్యక్షులు, సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఈ-చలానా రద్దు చేయాలని, జీఓ 21, 31ను రద్దు చేయాలని, చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.15 వేలు ఆర్థిక సహాయంగా అందిస్తానని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఆ హామీను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ 2025 జనవరి 30, 31 తేదీల్లో విజయవాడలో ఆటో యూనియన్ మహాసభలు జరుగుతున్నాయని, ఈ మహాసభల్లో గుంటూరు జిల్లాలోని ఆటో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా మహాసభల్లో కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు కూరాకుల రాంప్రసాద్, సహాయ కార్యదర్శి ఎండీ బాబర్, సీపీఐ నగర సమితి సభ్యులు జంగాల చైతన్య, నూతలపాటి చిన్న, బీవీఆర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక: ఈ సందర్భంగా జేకేసీ కాలేజ్ రోడ్డు వద్ద ఏర్పడిన ఆటో స్టాండ్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా దాసరి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా పోతల సాయి, కార్యదర్శిగా అమ్మిశెట్టి మురహరి రావు, సహాయ కార్యదర్శి షేక్ ఖలీల్, కోశాధికారిగా రుంజా యేసు రాజుతో పాటు 25 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

విజయసాయి రెడ్డి వ్యాఖ్యలపై దర్యాప్తు చేయాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయటంలో కుట్రకోణం దాగి ఉందేమోనన్న దానిపై పోలీస్ ఉన్నత అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని, లుక్ అవుట్ నోటీసులు ఇచ్చిన కూడా నిస్సిగ్గుగా చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేయటం విజయ సాయి రెడ్డికే చెల్లిందని ఎమ్మెల్యే మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కాకినాడ పోర్టును మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, విజయ సాయి రెడ్డి బెదిరించి రాయించేసుకున్న వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకే మైండ్ గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. విజయసాయిరెడ్డి చంచల్‌గూడ ఏ-2 ఖైదీనన్న విషయం మరిచిపోతే ఎలా అని మాధవి ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో తయారైన నకిలీ మద్యం విషయం కూడా తెరమీదకు రాబోతున్నదని మరలా జైలుకు వెళ్ళటానికి విజయ సాయిరెడ్డి, అతని అల్లుడు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-దాచేపల్లి : సంకల్ప్ 2025లో భాగంగా నారాయణపురంలోని పీవీకే కేపీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సోమవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రభుత్వం వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీజే చంద్రశేఖర్ బాబు, సీపీఐ సీనియర్ నాయకుడు, కళాశాల అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షులు, మహాత్మాగాంధీ విద్యాభివృద్ధి ట్రస్టు చైర్మన్ తెలనాకుల సత్యనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళపై అత్యాచారయత్నం

విశాలాంధ్ర-తాడేపల్లి : కొత్తూరులో అమానుష ఘటన చోటుచేసుకుంది. మహిళపై ఓ వ్యక్తి అత్యాచారయత్నానికి ప్రయత్నించాడు. వివరాలలోకి వెళితే రామారావు అనే జేబు దొంగ ఒంటరిగా ఉన్న మహిళపై అత్యాచారయత్నానికి ప్రయత్నించాడు. ఆ మహిళ సమయస్ఫూర్తిగా తప్పించుకుని, మాజీ సీఎం జగన్ హెలిప్యాడ్ వైపు పరుగులు తీసింది. స్థానికుల సహాయంతో తాడేపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని రామారావుపై బాధితురాలు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పరారీలో ఉన్నాడు.

సీపీఐ శత వసంతాల ఉత్సవాలు ఘనంగా జరపాలి

విశాలాంధ్ర-మంగళగిరి : సీపీఐ శత వసంతాల ఉత్సవాలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సీపీఐ కార్యాలయంలో జరిగిన ఏరియా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా జంగాల హాజరయ్యారు. ఈ సమావేశానికి సీపీఐ నాయకులు బత్తురి మోహన్‌రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జంగాల మాట్లాడుతూ శ్రమజీవుల కోసం, బడుగు బలహీన వర్గాలకు, ప్రజల కోసం సీపీఐ ఎర్రజెండా ఆనాటి నుంచి నేటి వరకు సమస్యల పట్ల ముందుండి బూర్జువా పార్టీలకు ఎదురొడ్డి పోరాడుతుందని అన్నారు. నేడు అన్ని రాజకీయ పార్టీలు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, ప్రజా ప్రయోజనాలను, సంక్షేమాలను విస్మరించాయని ఆయన విమర్శించారు. కానీ ఎర్రజెండా పార్టీ ప్రజా సంక్షేమం కోసం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతూ ప్రజల కోసం నిత్యం ప్రజలతో మమేకమై శత వసంత ఉత్సవాలకు చేరుకోవటం గర్వంగా ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కరెంటు చార్జీలు తగ్గిస్తానని చెప్పి పెంచుకుంటూ పోతున్నారని, అలాగే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలలు కూడా గడవకముందే కార్పొరేట్ సంస్థలకు సాగిలపడి విద్యుత్ స్మార్ట్ మీటర్లను ప్రజలనెత్తిన గుదిబండలా పెడుతుందని దుయ్యబట్టారు. ప్రజలను మాయ చేస్తుందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్ల అమలు విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తుందని ఆయన అన్నారు. ఆర్భాటంగా మొదలుపెట్టిన ఉచిత ఇసుక విధానం విఫలమైందని ఆయన ఎద్దేవాచేశారు. ఈ సమావేశంలో పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై పోరాటాలు, పార్టీ శత వసంత ఉత్సవాలపై పలు అంశాలపై చర్చించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో పోలీసులు ముందుండాలి : డీఎస్పీ

విశాలాంధ్ర-రెంటచింతల: ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలని గురజాల డీఎస్పీ బి జగదీష్ అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా ఆయన సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. నేరాలను నియంత్రించడంతోపాటు శాంతి భద్రతలపై ప్రజలకు నమ్మకం కలిగేలా పోలీసులు విధులు నిర్వర్తించాలన్నారు. సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ ఫైల్స్ ,చోరీ కేసుల స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఎస్ఐని ఆదేశించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కారంపూడి సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ నాగార్జున తదితరులున్నారు.

నేడు జీవీ కృష్ణారావు 93వ జయంతి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కార్మిక ఉద్యమనేత అమరజీవి జీవీ కృష్ణారావు 93వ జయంతి కార్యక్రమాన్ని గుంటూరు సంగడిగుంట ఏటుకూరు రోడ్డులోని రేగులరాఘవయ్య భవన్‌లో ఈ నెల 10వ తేదిన ఉదయం 9 గంటలకు జరుపనున్నట్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హమాలీ(ముఠా) వర్కర్స్ యూనియన్, నగర ముఠా కార్మిక సంఘం(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జరిగే ఈ జయంతి కార్యక్రమానికి నగరంలోని కార్మికులు, జీవీకే అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు చల్లా చిన ఆంజనేయులు, జి.సురేష్‌బాబు, రావుల అంజిబాబు, కోట్ల మరియదాసు, అమ్మిశెట్టి శివ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

వంద శాతం చెత్త సేకరణ జరగాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో వంద శాతం చెత్త విభజన జరగాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, ఆహార వ్యర్థాలు, కెమికల్ వ్యర్థాలు, నిర్మాణ రంగ వ్యర్థాలు వంటి అన్ని రకాల చెత్తను ఎక్కడికక్కడ విభజించి సేకరించాలన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సోమవారం జిల్లా పర్యావరణ ప్రణాళిక సమావేశం నిర్వహించారు. సమావేశంలో పల్నాడు జిల్లా పర్యావరణ ప్రణాళికకు ఆమోదం తెలిపారు. ప్రణాళికలో భాగంగా 2025 మే 31 నాటికి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటి వద్దే చెత్త సేకరణ జరగాలన్నారు. 2025 అక్టోబరు 31 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో నాన్ రీసైక్లెబుల్ వేస్ట్ నిర్వహణ కోసం శానిటరీ లాండ్ ఫిల్స్ ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీల్లో నిర్మాణ రంగ వ్యర్థాలు, ఈ వ్యర్థాల సేకరణ, నిర్వహణ కోసం డిపాజిటరీ పాయింట్లు ఏర్పాటు చేయాలన్నారు. పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణ నదీ జలాల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రాంతీయ శాఖ ఈఈ నజీనా బేగం మొహమ్మద్, జిల్లా పరిశ్రమల అధికారి సుధాకర్, డీఎంహెచ్ఓ రవి, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి

కలెక్టర్‌కు ఏఐఎస్ఎఫ్ వినతి

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రభుత్వం విద్యార్థులకు అందజేయాల్సిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను వెంటనే మంజూరు చేయాలని, జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు, మధు నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 3, 580 కోట్ల రూపాయలు స్కాలర్షిప్పు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని. ప్రస్తుతం డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. విద్యార్థులు ఫీజులు చెల్లించలేక, స్కాలర్షిప్‌లు మంజూరు కాక ఆర్థికంగా సతమతమవుతున్నారని ప్రభుత్వం వెంటనే స్కాలర్షిప్, ఫీజు బకాయిలను విడుదల చేయాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయినాథ్, వైకే ప్రణీత్, షేక్ హుస్సేన్, హరీష్ పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు : కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నగరంలోని కలెక్టరేట్ సమావేశపు మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఇన్చార్ డీఆర్ఓ శ్రీదేవి, అదనపు ఎస్పీ వీవీ. నాయుడు, బందరు ఆర్డీఓ కే. స్వాతి కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలు విన్న కలెక్టర్ బాలాజీ సంబందిత అధికారులను పిలిపించి మాట్లాడి వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో పరిష్కరించేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ కే. కన్నమనాయుడు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించిన కలెక్టర్

మహిళలకు పనిప్రదేశాల్లో తగిన భద్రత కల్పించి, వారిని గౌరవించడం కోసం పనిచేసే చోట మహిళలపై లైంగిక వేదింపుల చట్టం- 2013 అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ తెలిపారు. జిల్లా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈ చట్టంపై తగిన అవగాహన కల్పించడం కోసం కలెక్టరేట్‌లో సోమవారం ఈ చట్టంలోని అంశాలపై ఏర్పాటు చేసిన డిస్ప్లే బోర్డును కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టం ప్రకారం కార్యాలయాలు, కర్మాగారాలు, స్వయం ఉపాది ప్రదేశాల్లో 10 మంది కంటే ఎక్కువ మహిళలు ఉన్నచోట మహిళలపై లైంగిక వేదింపులు నిరోదించే అంతర్గత కమిటీలు తప్పని సరిగా వేయాలన్నారు. జిల్లాలో 227 సంస్థల్లో అంతర్గత కమిటీలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 10 మంది కంటే తక్కు ఉంటే వారికోసం జిల్లాలో జిల్లా స్థాయిలో స్థానిక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు లైంగిక వేదింపులకు గురైన మహిళ ఈ కమిటీల యందు ఫిర్యాదు చేయవచ్చని, వచ్చిన ఫిర్యదులపై తగిన విచారణ జరిపి ఈ కమిటీలు నివేదికలు సమర్పిస్తాయని నివేదికలను బటిట చట్ట ప్రకారం బాధ్యులకు జరిమానా లేదా శిక్షలు అమలు చేయడం ద్వారా బాధితులకు న్యాయం చయడం జరుగుతుందని కలెక్టర్ బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎస్. సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటేలో కొమ్మారెడ్డికి ప్రథమ స్థానం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్-2024లో స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ సోమవారం తెలిపారు. ఈ నెల 8న ఆదివారం గుంటూరు జిల్లా ఇం డోర్ స్టేడియం, బృందావనం గార్డెన్స్‌లో జరిగిన జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ - 2024 పోటీలలో వివిద రాష్ట్రల నుండి దాదాపు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు .అందులో పాల్గొన్న కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థులైన ఎం డి ఫర్హాన్(3 వ తరగతి) 8 సంవత్సరాలు కటా విభాగంలో ప్రథమ స్థానం ,కె ఎల్ జి ఎస్ హర్శిణి (4 వ తరగతి) 9 సంవత్సరాలుకటా విభాగంలో ప్రథమస్థానం సాధించి చదువుకు అభ్యసిస్తున్నా పాఠశాలకు, పుట్టిన గ్రామనికి, తలిదండ్రులను మంచి పేరుప్రఖ్యాతలు తీసుకువచ్చారన్నారు. విద్యార్థులకు కరాటేలో తరిఫీదు నిచ్చిన కోచ్ ఎస్ వెంకటేశ్వరరావు ను ,విజయం సాదించిన విద్యార్థులను డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ ,కరస్పాండెంట్ శోభ ,ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీనివాం రావు,విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందవదనంతో అభినందనలు తెలిపారు ....

రేపటి నుండి ఐక్యూ13 విక్రయాలు

విశాలాంధ్ర-విజయవాడ: అత్యంత వేగవంతమైన స్మార్ట్‌ఫోన్ ఐక్యూ 13 విడుదలతో పరిశ్రమ ప్రమానాలను పునర్నిర్వచిస్తోంది. ఫ్లాగ్‌షిప్ డివైజ్ సాటిలేని పనితీరు, అత్యాధునిక ఫీచర్లు, ప్రీమియం డిజైన్‌ను మిళితం చేస్తుంది. ఐక్యూ13 12జీబీ ర్యామ్ జీ256జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.54,999 (ప్రభావం: రూ.51,999), 16జీబీ ర్యామ్ జీ512 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.59,999గా ఉంది. లెజెండ్, నార్డో గ్రే అనే రెండు రంగుల్లో ఇది లభిస్తుంది. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్/డెబిట్ కార్డులపై రూ.3,000 ఫ్లాట్ డిస్కౌంట్‌తో పాటు లాంచ్ ఆఫర్లను కస్టమర్లు పొందవచ్చు. నాన్ వివో/ఐక్యూ డివైజ్‌లకు రూ.3,000, వివో/ఐక్యూ డివైజ్‌కు రూ.5,000 ఎక్స్ఛేంజ్ బోనస్ లభిస్తుంది. అదనంగా, 9 నెలల వరకు నో కాస్ట్ ఈఎంఐ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఐక్యూ13, వివో ఎక్స్‌క్లూజివ్ స్టోర్లు, ఐక్యూ ఇ-స్టోర్, అమెజాన్.ఇన్‌లో అందుబాటులో ఉంటుంది. వివో ఎక్స్‌క్లూజివ్ స్టోర్లు, ఇతర మెయిన్‌లైన్ స్టోర్‌లలో దాని లభ్యతతో, ఈ విస్తరణ ఐక్యూ పరికరాలను ప్రత్యక్షంగా అనుభవించే, కొనుగోలు చేసే సౌలభ్యాన్ని నిర్ధారిస్తుంది.

బీజామృతం తయారీలో నైపుణ్యత పై అవగాహన

విశాలాంధ్ర-ఘంటసాల: ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాల యం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల ప్రాంగణం నందు కేవీకే సమన్వయ కర్త డా. సుధారాణి అధ్యక్షతన బీజామృతం తయారీ విధానంలో నైపుణ్యత పై సోమవారం అవగాహన కల్పించారు. సస్యరక్షణ శాస్త్రవేత్త డా. రేవతి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం లో భాగంగా బీజామృతం తయారీ విధానాన్ని నైపుణ్యత ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన తెలియజేశారు. ఈ బీజామృతం వివిధ పంటలలో తక్కువ ఖర్చుతో విత్తన శుద్ధికి, కూరగాయ మొక్కల నారు శుద్ధికి వినియోగించుకోవచ్చుని తద్వారా చీడ పీడలు నుండి పంటకు రక్షణ కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డా. వెంకటలక్ష్మి, డా.నవీన్, యశ్వంత్, కృష్ణవేణి, ఐ సి ఆర్ పి యూనిట్ ఇన్చార్జి నాగరాజు, ఐ సి ఆర్ పి లు శ్రీను, రవీంద్ర, రైతులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే వర్ల

విశాలాంధ్ర-పమిడిముక్కల: రైతులు తమ ధాన్యం ఒక్క గింజ కూడా నష్టపోకూడదని ఎవరైనా ప్రలోభాలు పెడితే నమ్మవద్దని ఖచ్చితమైన రేటుకే ఇచ్చుకోవాలని ఎమ్మెల్యే వర్ల కుమార రాజా అన్నారు. సోమవారం కృష్ణాపురం శివారు ముసలినాయకుని పాలెం లో రైతులు ఎండ పెడుతున్న ధాన్యాన్ని పరిశీలించారు. తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవద్దని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించటం ద్వారా నగదు గ్యారంటీ ఉంటుందని 24 గంటల్లో రైతు ఖాతాలోకి నగదు జమ చేస్తారని తెలిపారు.ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు స్పందించక పోతే నాకు (ఎమ్మెల్యే కి) ఫోన్ చెయమని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తాడిశెట్టి నరేష్ రైతులు పాల్గొన్నారు.

పీఎం శ్రీ కేవీ.1 విద్యార్థుల వితరణ

విశాలాంధ్ర-విజయవాడ: స్థానిక పీఎం శ్రీ విద్యార్థులు సోమవారం వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొని సహాయసహకారం అందించారు. దైనందిక కార్యక్రమాల్లో యాంత్రిక జీవన విధానం గడుపుతున్న సమాజంలో విద్యార్థుల్లో మానవత్వం సహ నత్వం సహాయం చేసే తత్వాన్ని పెంపొందించడంలో భాగంగా వృద్ధాశ్రమాలలో ఒక రోజు గడిపి వారితో ముచ్చటించేలా పర్యటన రూపొందించినట్లు పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ నెంబర్.1 విజయవాడ ప్రిన్సిపల్ ఎస్ ఆదిశేష శర్మ పేర్కొన్నారు. పీఎం శ్రీ ప్రధానమంత్రి పాఠశాలలతో కూడిన వికసిత భారత్ పథకంలోని సామాజిక అభివృద్ధి కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అన్నసంతర్పణ ట్రస్ట్ దిలీప్, ఎం.అనురాధ, ఉపాధ్యాయులు సీతారాం, సరిత యాదవ్ విద్యార్థులు వెంట ఉన్నారు. పలువురు విద్యార్థులు అనాధాశ్రమాలకు నగదు, వస్తు రూపేణా బియ్యం, దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో "అన్నసంతర్పణ ట్రస్ట్" వారి ఆధ్వర్యంలో జరిగిన భోజన పంపిణీ కార్యక్రమాల్లో సేవలు అందించారు.

సమస్యల పరిష్కారానికి పెద్ద పీట : ఎమ్మెల్యే బోడే ప్రసాద్

విశాలాంధ్ర-పెనమలూరు : చంద్రన్న పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేసిందని స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. మండలంలోని పోరంకి గ్రామంలో రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రజలు పలు సమస్యలను ఎంఎల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎంఎల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నాన్నారు. ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు వెలగపూడి శంకర్ బాబు మాట్లాడుతూ ఏపిలో సంక్షేమ ప్రభుత్వంను ప్రజలు గెలిపించుకున్నారన్నారు. టిడిపి మున్సిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రజల వద్దకు అధికారులు అనేది టిడిపి లో మాత్రమే సాధ్యం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేర నియంత్రణకు రాత్రి గస్తీ : ఎస్పీ గంగాధర రావు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు ఆదేశాల మేరకు రాత్రి వేళ గస్తీ విదులు నిర్వహించే సిబ్బందికి మరింత పకడ్బందీగా విదులు నిర్వహించాలని సూచించారు. రాత్రి సమయంలో భద్రతను నిర్ధారించేందుకు నైట్ రౌండ్స్ అధికారులు నిరంతరం బీట్ పాయింట్స్‌ను తనిఖీ చేస్తూ, ఏటియంలు, ప్రార్ధనా మందిరాలు, వ్యాపార సముదాయాల వద్ద విదులు నిర్వహించే సిబ్బందిని అప్రమత్తంగా విధుల్లో నిమగ్నం చేస్తూ భద్రతా చర్యలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అనుమానాస్పద వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించబడుతున్నాయిని, వాహన రికార్డుల పరిశీలన, ప్రయాణికుల వివరాల సేకరణ మరియు అనుమానిత వ్యక్తుల వేలిముద్రలు తీసుకునే కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ తనిఖీల ద్వారా దొంగతనాలు, అక్రమ రవాణా మరియు ఇతర నేరాలను నియంత్రించడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు తెలిపారు. కృష్ణాజిల్లా పోలీసు అధికారులు సిబ్బంది నేరాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం, రాత్రి గస్తీ మరింత పటిష్ట పరచి సాధ్యమైనంత వరకు ఎలాంటి నేరాలు జరుగకుండా ప్రత్యేక దృష్టి సారించి నేరస్తులకు సవాల్‌గా ఉండే విధంగా తమ విదులను నిర్వర్తిస్తామన్నారు.

విద్యార్థులుంటేనే ప్రభుత్వ పాఠశాలల మనుగడ

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రభుత్వ పాఠశాలకి పల్లెల్లోని విద్యార్థులను పంపితేనే వాటికి మనుగడని లేకపోతే పాఠశాల లు కనుమరుగవుతా యని ఎమ్మెల్యే వర్ల కుమార రాజా అన్నారు. సోమవారం కృష్ణాపురం శివారు ముసలినాయకుని పాలెం లో రూ.12లక్షల వ్యయం తో నిర్మించిన పాఠశాల నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కోట్లాది రూపాయలు పాఠశాలల పై ఖర్చు పెడుతుందని దానిని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు ఫికోల్, రాంబాబు మాజీ యంపిపి యం.వి.సుబ్బయ్య జడ్పీటిసి యేనుగ వెంకట రమణ కుమారి జనసేన నాయకులు తాడిశెట్టి నరేష్ యంపిటిసి గంజాల సీతారామయ్య పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు తక్షణమే పూర్తి చేయండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే పూర్తిచేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. కమిషనర్ పర్యటనలో భాగంగా సోమవారం 37, 54, 55 డివిజన్లలోని కెనాల్‌రోడ్, గాంధీబొమ్మ సెంటర్, వించిపేట, నైజాం గేట్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనాల్ రోడ్‌లో పైప్‌లైన్ కోసం తవ్విన రోడ్డును త్వరితగతిన పూర్తిచేసి భవాని దీక్షలకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలవకుండా చూడాలని ఆదేశించారు. మెయిన్ బజార్ వద్ద జరిగే ఎల్ఎన్టీ నిర్మాణ పనులను తక్షణం పూర్తిచేసి కాళేశ్వరరావు మార్కెట్ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. 55 వార్డులో జరిగే సిసి రోడ్ నిర్మాణ పనులను పరిశీలించి క్యూరిం గ్ పక్కాగా జరిగేలా చూడాలని, నాణ్యత ప్రమాణాల్లో ఎలాంటి లోపం లేకుండా చూడాలన్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. స్థానిక లయన్స్ మల్టీపర్పస్ భవనంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని క్లబ్ జిల్లా అంబాసిడర్ ఎన్.టి.వెంకటేశ్వరరావు ప్రారంభించగా, రీజియన్ ఛైర్‌పర్సన్ ఆర్.వెంకటేశ్వరరెడ్డి హాజరయ్యారు. నూజివీడు జీయంహెచ్ వైద్యులు డా.ప్రభుదాస్ పాల్గొని రోగులకు సేవలందించారు. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డా.వీర్ల కిరణ్, ఎస్.జాన్‌టైటస్, జాన్‌బాబు, వెంకటరెడ్డి, జగన్మోహనరెడ్డి, పి.కృష్ణ తదితరులు హాజరయ్యారు.